జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 108 అసోసియేట్ ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజిలు : 8, వెల రూ. 5, శనివారం - 27 - జూలై - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad

విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడవబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

'నేమ్‌ప్లేట్ల' అంశంపై సుప్రీంకోర్టు మధ్యంతర స్టే పొడిగింపు

ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ఇచ్చిన ఆదేశాలపై 'మధ్యంతర స్టే'ను సుప్రీంకోర్టు

జూలై 22న విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం 'మధ్యంతర స్టే'కు అదేశాలిచ్చింది.

నేమ్‌ప్లేట్ల ఆదేశాలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తమ అఫిడివిట్‌లో సమర్థించుకుంది.

2

ఎడారిలో మోసపోయిన మరో ప్రవాసీని రక్షించిన నారా లోకేశ్!

2లో

తెలుగుదేశం పార్టీ నాయకులమంటూ చెప్పుకునే కొందరు ప్రవాసీయుల చిల్లర రాజకీయాల కారణాన జాప్యమైంది.

ఖతర్‌లోని ఒక అరబ్బు ఇంట్లో పని చేయడానికి వచ్చి మోసపోయి సౌదీ అరేబియాలోని సువిశాల ఎడారిలో ఒంటెల కాపరిగా మారిన ఏపీ వాసి సారెళ్ళ వీరేంద్రకుమార్ ఎట్టకేలకు మంత్రి నారా లోకేశ్ జోక్యం, అరబ్బు తెగల ప్రయత్నంతో శుక్రవారం స్వదేశానికి చేరుకున్నాడు. వాస్తవానికి, వీరేంద్ర కుమార్ రెండు రోజుల క్రితమే

తెలంగాణలో మళ్లీ (ఎల్ఆర్ఎస్) కీలక ఆదేశాలు జారీ

2

- తెలంగాణలో మళ్లీ లే అవుట్ రెగ్యులరైజేషన్ ఏల్ఆర్ఎస్ స్కీమ్ ను అమల్లోకి తీసుకురావాలని
- నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో విధివిధానాలు ఖరారు
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రత్యేక టీముల ఏర్పాటుకు చర్యలు

హైదరాబాద్: తెలంగాణలో మళ్లీ లే అవుట్ రెగ్యులరైజేషన్ ఏల్ఆర్ఎస్ స్కీమ్ ను అమల్లోకి తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మీడియాకు ప్రభుత్వం కీలక ప్రకటన జారీ చేసింది. శుక్రవారం నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో విధివిధానాలు ఖరారు కోసం మంత్రులు మల్లు భట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాసరెడ్డి

దమ్ముంటే అసెంబ్లీకి రా... జగన్‌కు చంద్రబాబు సవాల్...

- ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయడు సవాల్ విసిరారు.
- వైసీపీ నేతల ఆదాయం వందల వేల లక్షల రెట్లు పెరిగిపోయిందని ఆరోపించారు.
- 2019-24 మధ్య రాష్ట్రంలో భారీగా జరిగిన ఆర్థిక నిర్వహణ లోపాలపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని సభ ముందు సీఎం చంద్రబాబు ఉంచారు.
- అసెంబ్లీలో శ్వేతప్రతాలు పెడితే చర్చించడానికి ధైర్యం ఉంటే

అసెంబ్లీకి రావాలని జగన్‌కు చంద్రబాబు సవాల్ విసిరారు.

అమరావతి: 'దమ్ముంటే అసెంబ్లీకి రా.. ప్రతి విషయంపై అసెంబ్లీలో చర్చ పెడదాం' అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ..

శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న డోన్ ఎమ్మెల్యే

శ్రీశైలం : శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయం ప్రధాన గోపురం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకు ఈవో పెద్దిరాజు, ఏఈవో శ్రీనివాసరావు, అర్చక వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ఎమ్మెల్యే జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు అమ్మవారి ఆశీర్వచన మండపంలో అర్చక వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి, శేష వస్త్రాలు, లడ్డు ప్రసాదంతో పాటు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉభయ దేవాలయాల అర్చక వేద పండితులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం

- తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు త్వరలోనే నగారా మోగనుంది.
- పంచాయితీ రాజ్ ఎన్నికలు , కార్యాచరణపై శుక్రవారం నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీఎం
- సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో పంచాయతీ ఎన్నికలు జరపాలని నిర్ణయించారు.
- ఐదేళ్ల క్రితం ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు
- మరోవైపు తెలంగాణలో మళ్లీ లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ను

వివరాలు 2లో..

అమల్లోకి తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

హైదరాబాద్: తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు త్వరలోనే నగారా మోగనుంది. మరికొన్ని రోజుల్లోనే ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే కొత్త ఓటరు జాబితాను ఆగస్టు మొదటి వారంలోగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పంచాయితీ రాజ్ ఎన్నికలు , కార్యాచరణపై శుక్రవారం నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో పంచాయతీ ఎన్నికలు జరపాలని నిర్ణయించారు. పంచాయతీరాజ్‌పై ఓటరు జాబితా పూర్తయిన వెంటనే నిర్దిష్ట గడువులోగా రిపోర్ట్ ఇవ్వాలని బీసీ కమిషన్‌కు సూచించారు.

2

ఢిల్లీ బయల్దేరిన ఏపీ సీఎం చంద్రబాబు.

ఢిల్లీ వేదికగా జరగనున్న నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొననున్నారు సీఎం..

వికసిత్ ఏపీ-2047లోని అంశాలను నీతి ఆయోగ్ భేటీలో ప్రస్తావించబోతున్నారు..

ప్రధాని అధ్యక్షతన 'నీతి ఆయోగ్' సమావేశం..

2లో

- న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఈ సమావేశం జరుగుతుందని
- కేంద్ర, రాష్ట్రాల మధ్య పరస్పర సహకారాన్ని వేగవంతం చేయడం,
- "వికసిత్ భారత్ఏ2047" అనే థీమ్‌తో, అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను రూపొందించడంపై ఈ సమావేశం దృష్టి

న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 'నీతి ఆయోగ్' 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం శనివారంనాడు జరుగనుంది. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్

గోల్కొండ కోటలో పంద్రాగస్టు వేడుకలు..

2

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి
- అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు
- ముఖ్యమంత్రి పరేడ్ గ్రౌండ్‌లోని సైనిక అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తారని చెప్పారు

హైదరాబాద్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని

లోకో పైలట్, అసిస్టెంట్ లోకో పైలట్ సస్పెండ్

2

అసిస్టెంట్ లోకో పైలట్ ను రైల్వే అధికారులు సస్పెండ్ చేశారు.

రైల్వే ట్రాక్, ట్రాక్ మరమ్మతులు, పాత రైల్వే వంతెన..

రైల్వే విభాగంలో అతను పూర్తి వేగంతో రైలును నడపాడు.

దేన్నైనా దృష్టి మళ్లించడంలో చంద్రబాబు ఎక్స్పర్ట్

- "దేన్నైనా దృష్టి మళ్లించడంలో చంద్రబాబు ఎక్స్ పర్ట్: వైఎస్ జగన్ దృష్టి మళ్లించడంలో చంద్రబాబు ఎక్స్పర్ట్,
- టీడీపీ వ్యక్తి చేతిలో హత్యకు గురైన రషీద్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లాను.

గుంటూరు: చంద్రబాబు డైవర్ట్ రాజకీయాలపై వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "దేన్నైనా దృష్టి మళ్లించడంలో చంద్రబాబు ఎక్స్ పర్ట్: వైఎస్ జగన్ దృష్టి మళ్లించడంలో చంద్రబాబు ఎక్స్పర్ట్ కదా. అన్నైన్లోనూ ఆ డాక్యుమెంట్లు ఉంటాయి కదా. పెద్దిరెడ్డి ఏడుసార్లు ఎమ్మెల్యే, మిథున్‌రెడ్డి మూడుసార్లు ఎంపీ. ప్రజలు ఊరికే వాళ్లను గెలిపించలేదు కదా. వాళ్లను అభాసుపాలు చేయాలనే ఇదంతా, పైగా వాళ్లపైనే దాడి చేసి రివర్సో కేసులు పెడతారు." అని వైఎస్ జగన్ మండిపడ్డారు.

ఢిల్లీ బయల్దేరిన ఏపీ సీఎం చంద్రబాబు.

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి హస్తిన పర్యటనకు బయల్దేరి వెళ్లారు.. రేపు ఢిల్లీ వేదికగా జరగనున్న నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొననున్నారు సీఎం.. వికసిత్ భారత్-2047 అజెండాగా జరిగే నీతి ఆయోగ్ భేటీలో ఏపీ అభివృద్ధిపై ప్రస్తావించబోతున్నారు. వికసిత్ భారత్-2047లో భాగంగా వికసిత్ ఏపీ-2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేపట్టింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. వికసిత్ ఏపీ-2047లోని అంశాలను నీతి ఆయోగ్ భేటీలో ప్రస్తావించబోతున్నారు.. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ లక్ష్య సాధనకు అమరావతి, పోలవరం ప్రాజెక్టులు ఏ విధంగా ఉపకరిస్తాయో చెప్పబోతున్నారు. ఏపీలో ప్రైమరీ సెక్టార్ పరిధిలోకి వచ్చే వ్యవసాయం, ఆక్వా రంగాలకున్న అవకాశాలను నీతి ఆయోగ్ సమావేశంలో ప్రస్తావించనున్నారు.

ఏపీ అసెంబ్లీ నిరవధిక వాయిదా.. 27.28 గంటల పాటు సభ

ఇక, జీడీపీ గ్రోత్ రేట్ పెరుగుదలకు తాము పెట్టుకున్న టార్గెట్.. చేపట్టనున్న ప్రణాళికలను నీతి ఆయోగ్ సమావేశంలో వివరించరున్నారు ఏపీ సీఎం.. సేవల రంగ అభివృద్ధికి ఏపీలో ఉన్న అవకాశాలను ప్రత్యేకంగా ప్రస్తావించబోతున్నారు.. డిజిటల్ కరెన్సీ అవశ్యకతను నీతి ఆయోగ్ భేటీలో వివరించనున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ విషయాలపై ఇప్పటికే సీఎం చంద్రబాబుతో సమావేశమై.. ప్రత్యేకంగా చర్చించారు నీతి ఆయోగ్ సీఈవో సుబ్రమణ్యం.. మరోవైపు.. నీతి ఆయోగ్ సమావేశం ముందు, ఆ తర్వాత అందుబాటులో ఉన్న కేంద్ర మంత్రులను సీఎం చంద్రబాబు కలిసే అవకాశం ఉంది.

దమ్ముంటే అసెంబ్లీకి రా.. జగన్‌కు చంద్రబాబు సవాల్..

మొదటి పేజి తరువాయి

ఏపీ సీఎం నారా చద్రబాబు నాయుడు సవాల్ విసిరారు. రాజకీయ కక్షసాధింపు తనకు ఇష్టం ఉండదని అయితే హత్యలు చేసి తప్పించుకుంటామంటే ఊరుకోమని చట్ట ప్రకారం శిక్షించి తీరుతామని సీఎం హెచ్చరించారు. 2019-24 మధ్య రాష్ట్రంలో భారీగా జరిగిన ఆర్థిక నిర్వహణ లోపాలపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని సభ ముందు సీఎం చంద్రబాబు ఉంచారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజల తలసరి ఆదాయం పెరగలేదు కానీ వైసీపీ నేతల ఆదాయం వందల వేల లక్షల రెట్లు పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే.. పాలన మారితే మళ్లీ పీకపై కత్తిపెడతానని పారిశ్రామిక వేత్తలను మాజీ సీఎం జగన్ బయపెడుతున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చివరకు అమర్‌రాజా హైదరాబాద్‌కు వెళ్లిపోయేలా చేశారని మండిపడ్డారు. లూలూ షాపింగ్ మాల్‌ను తాను ఎన్నో ఇబ్బందులు పడి తీసుకువస్తే గత పాలకులు వెళ్లిపోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో శ్వేతప్రతాలు పెడితే చర్చించడానికి ధైర్యం ఉంటే అసెంబ్లీకి రావాలని జగన్‌కు చంద్రబాబు సవాల్ విసిరారు. వినుకొండ ఘటనలో ఇద్దరు వైసీపీ నేతలేనని స్పష్టం చేశారు. ఈ కేసులో మొత్తం 36మంది ఉన్నారని ఆరోపిస్తున్నారని ధైర్యం ఉంటే వారి పేర్లు ఇవ్వాలని అన్నారు. ఎవరైనా తప్పు చేస్తే తమ పార్టీ నేతలైనా శిక్షిస్తామని వార్నింగ్ ఇచ్చారు. హత్యలు చేసిన వారిని వదిలి పెట్టం వడ్డీతో సహ చెల్లిస్తామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

'నేమ్‌పేట్ల' అంశంపై సుప్రీంకోర్టు మధ్యంతర స్టే పొడిగింపు

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ: శివభక్తులైన కన్వరియాలు ఏటా చేపట్టే కావడి యాత్ర మార్గంలో తినుబండారాల దుకాణాల వద్ద యజమానుల పేర్లు ప్రదర్శించాలంటూ ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ఇచ్చిన ఆదేశాలపై 'మధ్యంతర స్టే'ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు పొడిగించింది. తదుపరి విచారణను ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు జారీ చేసిన నేమ్‌ప్లేట్ల ఆదేశాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై జూలై 22న విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం 'మధ్యంతర స్టే'కు ఆదేశాలిచ్చింది. పేర్లను బహిర్గతం చేయమని ఎవరినీ బలవంతం చేయలేమని పేర్కొంది. దీనిపై యూపీ, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు తమ స్పందన తెలియచేయాలని ఆదేశించింది. తాజాగా జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్‌వీ భట్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం మధ్యంతర స్టేను పొడిగించింది. "మా తీర్పు చాలా స్పష్టంగా ఉంది. పేర్లను బహిర్గతం చేయమని ఎవరినీ బలవంతం చేయలేం. ఎవరైనా స్వచ్ఛందంగా పేర్లు రాసేందుకు ముందుకు వస్తే వారిని అడ్డుకోం. అయితే ఎవరినీ పేర్లు రాయమని బలవంతం చేయకూడదు. ఆ ఉద్దేశంతోనే మేము స్టే ఇచ్చాం" అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు దాఖలు చేసే ప్రత్యుత్తరాలపై తమ స్పందనలు నివేదించేందుకు పిటిషన్లర్లను అనుమతిస్తున్నారని పేర్కొంటూ విచారణను ఆగస్టు 5కు వాయిదా వేసింది. కాగా, నేమ్‌పేట్ల ఆదేశాలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తమ అఫిడివిట్‌లో సమర్థించుకుంది. కన్వర్ యాత్ర శాంతియుతంగా పూర్తయ్యేందుకే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరణ ఇచ్చింది.

తెలంగాణలో మళ్లీ (ఎల్ఆర్ఎస్) కీలక ఆదేశాలు జారీ

మొదటి పేజి తరువాయి

ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు క్లియర్ అవ్వని సమస్యలను.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల్లో ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలని అధికారులకు సూచించారు. 2020లో ఆగస్టు31 నుంచి అక్టోబర్31 వరకు రెండు నెలల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి దాదాపు 25.44 లక్షల మంది అప్లికేషన్లు సమర్పించారు. కార్పొరేషన్లలో 4.13 లక్షలు, మున్సిపాలిటీల్లో 10.54 లక్షలు, పంచాయతీల్లో 10.76 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రత్యేక టీముల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలని సూచనలు చేశారు. అధికారులతో సమీక్ష సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యంత పటిష్టంగా లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)ను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోందని చెప్పారు. ఎల్.ఆర్.ఎస్ విధివిధానాలపై పూర్తి స్థాయిలో కసరత్తు నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఎల్ఆర్ఎస్ అనుమతుల కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులు వీలైనంత వేగంగా పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచన చేశారు. ఇందు కోసం 33 జిల్లాల్లో ప్రత్యేకంగా ఒక టీంను రూపొందించాలని చెప్పారు. సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డెప్యుటేషన్ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఫైనాన్స్ చీఫ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు, ల్యాండ్ అండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, జీహెచ్ఎంసీ కమిషనర్ కాట అమ్రపాలి, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండ కోటలో పంద్రాగస్టు వేడుకలు..

మొదటి పేజి తరువాయి

సీఎస్ ఆదేశించారు. డీజీపీ జితేందర్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, పోలీసు, విద్యుత్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆర్అండ్‌బీ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో సీఎస్ పలు సూచనలు చేశారు. గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిం చనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ముందుగా ముఖ్యమంత్రి పరేడ్ గ్రౌండ్‌లోని సైనిక అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తారని చెప్పారు. అనంతరం గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తారని ఆమె తెలిపారు. వేడుకల సందర్భంగా అసెంబ్లీ, కౌన్సిల్, హైకోర్టు, రాజ్‌భవన్, సెక్రటేరియట్ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత అధికారులను సీఎస్ ఆదేశించారు. జాతీయ పతాకం ఎగురవేసే ప్రధాన డయాస్ వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బీ శాఖను సీఎస్ కోరారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్న సమయంలో ఆయనను అతిథులు అందరూ చూసేందుకు వీలుగా ప్రధాన డయాస్ ఏర్పాట్లు ఉండాలన్నారు. వేడుకలు నిర్వహించే పరిసర ప్రాంతాలలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి పారిశుద్ధ్య పనులలో ఎలాంటి లోపాలు ఉండరాదని పురపాలక శాఖను ఆదేశించారు. అంబులెన్స్, నర్సింగ్ అసిస్టెంట్లను అందుబాటులో ఉంచాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ప్రముఖులకు, అధికారులకు, వేడుకకు హాజరయ్యేవారికి ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను కేటాయించడంతో పాటు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని పోలీసు శాఖకు సూచించారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలని ఫైర్ శాఖను, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వెయ్యి మంది కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నామని కల్చరల్ డిపార్ట్‌మెంట్ అధికారులు సీఎస్‌కు తెలిపారు. సాంప్రదాయ వస్త్రధారణతో కళాకారుల ప్రదర్శనలు వేదికకు వన్నె తెచ్చేలా ఉంటాయని అధికారులు వివరించారు. వచ్చేనెల 13న ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ జరగనుండగా 10వ తేదీ నుంచి రిహార్సల్స్ ఉంటాయని అధికారులు వివరించారు.

ఎడారిలో మోసపోయిన మరో ప్రవాసీని రక్షించిన నారా లోకేశ్!

మొదటి పేజి తరువాయి

స్వదేశానికి రావాల్సి ఉన్నా ఖతర్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులమంటూ చెప్పుకునే కొందరు ప్రవాసీయుల చిల్లర రాజకీయాల కారణాన జాప్యమైంది. వీరేంద్ర కుమార్‌ది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంబాజీపేట మండలం ఇసుకపూడి గ్రామం. ఖతర్‌లో ఒక సంపన్న అరబ్బు కుటుంబానికి చెందిన ఫాం హౌస్‌లో వంటమనిషిగా పని చేయడానికి వచ్చిన వీరేంద్రకుమార్‌కు తెలియకుండా అతని యజమాని పొరుగున ఉన్న సౌదీ అరేబియాలోని ఎడారిలోగల ఒంటెల క్షేత్రంలో తీసుకువచ్చాడు. ఎడారిలో ఒంటెల మధ్య తాను ఎదుర్కొంటున్న కష్టాల గురించి వీరేంద్రకుమార్ వీడియో ద్వారా వివరిస్తూ తనను స్వదేశానికి రప్పించవల్సిందిగా కోరారు. అది మంత్రి నారా లోకేశ్ దృష్టికు రాగా ఆయన దాన్ని తెలుగుదేశం గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రావి రాధకృష్ణాకు పంపుతూ సహాయం చేయవల్సిందిగా సూచించారు. తెలుగుదేశం ఎన్నారై విభాగం అధ్యక్షుడు వేమూరి రవి ఈ విషయమై ఇటు పార్టీ వర్గాలు అటు అధికార వర్గాలతోనూ చర్చించారు. కోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్ వ్యక్తిగతంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇటు వీరేంద్రకుమార్ కుటుంబంతో, అటు సౌదీ అరేబియాలోని భారతీయ ఎంబసీ

అధికారులతో చర్చించారు.

టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకట్ రెడ్డికి ప్రవాసాంధ్రుల సత్కారం

ఉపాధి ఒప్పందంపై వచ్చిన వీరేంద్రకుమార్‌ను గడువుకు ముందు వీసా రద్దు చేసి పంపించడంలో ఉన్న చట్టపరమైన ఆటంకాలు, సౌదీ అరేబియా, ఖతర్ దేశాల మధ్య ఉన్న వీసా నియమాలు అవరోధంగా మారాయి. దౌత్యమార్గాలలో అధికార ప్రక్రియల ద్వారా స్వదేశానికి వెళ్ళడానికి జాప్యం జరుగుతుంది. దీంతో రాధాకృష్ణా, సౌదీ అరేబియాలోని నారియా అనే ఎడారి ప్రాంతంలోని అరబ్బు తెగల ప్రముఖుల సహాయం కోరగా, వారు పొరుగులోని ఖతర్‌లోని అదే తెగ వారితో సంప్రదించి వీరేంద్రకుమార్‌ను వెనక్కి పంపించవల్సిందిగా కోరడంతో ఖతరీ అరబ్బులు అంగీకరించారు. దీంతో వీరేంద్రకుమార్ వెనక్కి రావడం సాధ్యమైంది. సౌదీ అరేబియాలోని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఖలీద్ సైఫుల్లా వీరేంద్రకుమార్‌ను ఖతర్ సరిహద్దులోని నారియా ఎడారి నుండి తీసుకురావడంతో పాటు హైదరాబాద్ వరకూ విమానం టిక్కెట్‌ను సమకూర్చారు. ఇదిలా ఉండగా, ఈ ఉదంతం సామాజిక మాధ్యమాల ఆధారంగా మాతృభూమిలోని అధికార, రాజకీయ ప్రముఖుల దృష్టికి తమ సమస్యలను ప్రవాసీయులు తీసుకువచ్చె క్రమంలో మధ్యలో సామాజిక సేవ పేర వస్తూ వసూళ్ళ పర్వానికి పాల్పడే వారిని కూడా బహిర్గతం చేసింది. వీరేంద్ర కుమార్ గోడు పట్ల లోకేశ్ స్పందించిన వెంటనే ఖతర్‌లో తెలుగుదేశం పార్టీ అభిమానులమని చెప్పుకొనే కొందరు రంగంలో దిగారు. క్షేత్రస్థాయిలో కాకుండా, సామాజిక మాధ్యమాలలో మాత్రమే క్రియాశీలకంగా ఉండే వీరు ఖతర్‌లో వీరేంద్ర కుమార్‌కు సహాయం పేరిట వసూళ్ళ పర్వానికి తెర లేపారు. వీరేంద్రకుమార్ స్వదేశానికి రావడంలో జరిగిన జాప్యానికి కూడా ఈ చౌకబారు నాయకులే కారణమని తెలుస్తోంది.

లోకో పైలట్, అసిస్టెంట్ లోకో పైలట్ సస్పెండ్

మొదటి పేజి తరువాయి

కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌లోని లోకో పైలట్, అసిస్టెంట్ లోకో పైలట్ ను రైల్వే అధికారులు సస్పెండ్ చేశారు. వేగ పరిమితిని ఉల్లంఘించి వేలాది మంది ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలో పడేసారు. ఆగ్రా రైల్వే డివిజన్‌లోని మథుర రైల్వే డివిజన్‌కు చెందిన లోకో పైలట్ గంటకు 20 కి.మీ వేగంతో రైలును నడపాలన్న ఆర్డర్‌ను మరచిపోయాడు. ఈ రైల్వే విభాగంలో అతను పూర్తి వేగంతో రైలును నడపాడు. దీనిపై సమాచారం అందుకున్న రైల్వే అధికారులు ఇద్దరు లోకో పైలట్లను సస్పెండ్ చేశారు.

రామనగర్ జిల్లా పేరు మార్పునకు కేబినెట్ నిర్ణయం.. కొత్త పేరు ఇదే!

సమాచారం ప్రకారం.. రైల్వే ట్రాక్, ట్రాక్ మరమ్మతులు, పాత రైల్వే వంతెన.. స్టేషన్ యార్డ్ పునర్నిర్మాణం యొక్క పరిస్థితి కోసం మథుర రైల్వే సెక్షన్‌లో రైల్వే వేగ నియంత్రణను విధించింది. ఈ క్రమంలో.. రైలు గంటకు 20 కి.మీ వేగంతో ఈ ట్రాక్ గుండా వెళ్లాల్సి ఉంది. కాగా.. కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌లోని లోకో పైలట్ వేగ పరిమితిని మర్చిపోయాడు. అతను ట్రాక్‌పై పూర్తి వేగంతో రైలును

దాటాడు. దీంతో రైలులో ప్రయాణిస్తున్న వేలాది మంది ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లింది. ఆగ్రా డివిజన్‌కు చెందిన పిఆర్ఓ ప్రశస్తి శ్రీవాస్తవ మాట్లాడుతూ.. విషయం గురించి సమాచారం అందుకున్న తరువాత.. ఇద్దరు లోకో పైలట్‌లపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇద్దరినీ తక్షణమే సస్పెండ్ చేశామన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన ప్రముఖ సినీ నటి రేణు దేశాయ్

ఆగ్రా రైల్వే డివిజన్‌లో గత రెండు నెలల్లో మూడోసారి ఈ ఘటన చోటుచేసుకుంది. అంతకుముందు 2024 మేలో.. మాల్వా మరియు గతిమాన్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్లు ఆగ్రా రైల్వే సెక్షన్‌లోనే వేగ పరిమితిని ఉల్లంఘించారు. డ్రైవర్ల పరిమితి గంటకు 20 కి.మీ కాకుండా, రైలు గంటకు 120 కి.మీ వేగంతో నడిపారు. కాగా.. లోకో పైలట్లు కొంత ఒత్తిడికి లోనవుతున్నట్లు ఆగ్రా రైల్వే డివిజన్‌లో పదేపదే జరుగుతున్న ఇలాంటి ఘటనలను బట్టి స్పష్టమవుతోంది. ఈ నిరంతర పొరపాటు వల్ల ఏదైనా పెద్ద ప్రమాదం జరగకముందే రైల్వే బోర్డు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని విచారణ బృందాన్ని పంపాలని రైల్వే అధికారులు చెబుతున్నారు.

తెలంగాణలో మళ్లీ ఎల్ఆర్ఎస్

హైదరాబాద్: తెలంగాణలో మళ్లీ లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ను అమల్లోకి తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మీడియాకు ప్రభుత్వం కీలక ప్రకటన జారీ చేసింది. శుక్రవారం నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో విధివిధానాలు ఖరారు కోసం మంత్రులు మల్లు భట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు క్లియర్ అవ్వని సమస్యలను.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల్లో ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలని అధికారులకు సూచించారు. 2020లో ఆగస్టు31 నుంచి అక్టోబర్31 వరకు రెండు నెలల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి దాదాపు 25.44 లక్షల మంది అప్లికేషన్లు సమర్పించారు. కార్పొరేషన్లలో 4.13 లక్షలు, మున్సిపాలిటీల్లో 10.54 లక్షలు, పంచాయతీల్లో 10.76 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రత్యేక టీముల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలని సూచనలు చేశారు. అధికారులతో సమీక్ష సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యంత పటిష్టంగా లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)ను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోందని చెప్పారు. ఎల్.ఆర్.ఎస్ విధివిధానాలపై పూర్తి స్థాయిలో కసరత్తు నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఎల్ఆర్ఎస్ అనుమతుల కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులు వీలైనంత వేగంగా పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచన చేశారు. ఇందు కోసం 33 జిల్లాల్లో ప్రత్యేకంగా ఒక టీంను రూపొందించాలని చెప్పారు. సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డెప్యుటేషన్ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఫైనాన్స్ చీఫ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు, ల్యాండ్ అండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, జీహెచ్ఎంసీ కమిషనర్ కాట అమ్రపాలి, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు త్వరలోనే నగారా మోగనుంది. మరికొన్ని రోజుల్లోనే ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే కొత్త ఓటరు జాబితాను ఆగస్టు మొదటి వారంలోగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పంచాయితీ రాజ్ ఎన్నికలు , కార్యాచరణపై శుక్రవారం నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో పంచాయతీ ఎన్నికలు జరపాలని నిర్ణయించారు.

పంచాయతీ ఎన్నికలపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి

బీసీ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నది. వీలైనంత త్వరగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే ఐదేళ్ల క్రితం ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నందున రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీసీ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నది. వీలైనంత త్వరగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, మాజీమంత్రి జానారెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ధరణి కమిటీ సభ్యులు కోదండ రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ వకులాభారణం కృష్ణ మోహన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, ఇతర అధికారులు హాజరయ్యారు. మరోవైపు తెలంగాణలో మళ్లీ లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ను అమల్లోకి తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మీడియాకు ప్రభుత్వం కీలక ప్రకటన జారీ చేసింది. శుక్రవారం నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో విధివిధానాలు ఖరారు కోసం మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు క్లియర్ అవ్వని సమస్యలను.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల్లో ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ప్రధాని అధ్యక్షతన 'నీతి ఆయోగ్' సమావేశం..

మొదటి పేజి తరువాయి

సెంటర్‌లో ఈ సమావేశం జరుగుతుందని శుక్రవారంనాడు ఒక అధికార ప్రకటన వెలువడింది. "వికసిత్ భారత్ఏ2047" అనే థీమ్‌తో, అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను రూపొందించడంపై ఈ సమావేశం దృష్టి సారించనుంది. వికసిత్ భారత్ ఏ2047 విజన్ డాక్యుమెంట్ కోసం అప్రోచ్ పేపర్‌పై సమావేశం చర్చిస్తుందని ఆ ప్రకటన తెలిపింది.. కేంద్ర, రాష్ట్రాల మధ్య పరస్పర సహకారాన్ని వేగవంతం చేయడం, గ్రామీణ-పట్టణ జనాభా జీవన ప్రమాణాలను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీతి ఆయోగ్ సమావేశంలో చర్చించనున్నారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ జీడీపీతో భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవాలనే లక్ష్యాన్ని భారతదేశం నిర్దేశించుకుంది. 2047 నాటికి ఈ లక్ష్యం సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొలాబొరేటివ్ అప్రోచ్ ఉండేలా నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం చర్చించి, ఈ విజన్ సాకారానికి రోడ్ మ్యాప్‌ను రూపొందించనుంది. 2023 డిసెంబర్ 27-29 మధ్య జరిగిన 3వ చీఫ్ సెక్రటరీల జాతీయ సదస్సులో చేసిన సిఫారసులపై కూడా నీతి ఆయోగ్ సమావేశంలో చర్చించనున్నారు. నాటి సదస్సులో చర్చకు వచ్చిన సైబర్ సెక్యూరిటీ, ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ అండ్ బ్లాంక్స్ ప్రోగ్రామ్, రోల్ ఆఫ్ స్టేట్, ఎఐ ఇన్ గవర్నెన్స్ అంశాలపై కూడా స్పెషల్ సెషన్స్ నిర్వహించనున్నారు.

బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ రా

ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

ప్రభుత్వ నిబంధనలు దాటితే చర్యలు తప్పవు సీఐదివాకర్

ఆమదాలవలస పట్టణంలో **జూలై 26 జనం రిపోర్టర్ :** శారద కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమంలో సర్కిల్ ఇన్ స్పెక్టర్ దివాకర్ యాదవ్ సూచనలు అందించారు. ఆమదాలవలస నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో గంజాయిని రవాణా చేసినా, ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సహించేది లేదని ఫోక్సో కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. యువత ఎక్కువగా ఆటో డ్రైవర్ల గా మారుతూ మహిళలు పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సందర్భం మన నియోజ కవర్గంలో లేదు కానీ అటువంటివి కనిపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే లైసెన్స్ కేన్సిల్ చేస్తూ జైలుకు పంపిస్తామని తెలిపారు. గంజాయి రవాణా పై ఎటువంటి సమాచారం ఉన్నా తమకు తెలియజేయాలని కోరారు. రోడ్డు పై ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఆటోలను నడపాలని సూచించారు. అంతే కాకుండా ప్రయాణికుల నుంచి ఎక్కువ చార్జీలు వసూలు చేస్తున్నారని తెలుస్తోంది అటువంటి వారికి క్షమించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస యస్ ఐ వెంకటేశ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ బడ్జెట్ లో గ్రేటరకు పుష్కలంగా నిధులు..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, **జూలై 26 జనం రిపోర్టర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2024 లో జీహెచ్ఎంసి హైదరాబాద్ నగర అభివృద్ధికి నిధులు కేటాయించిన సందర్భంగా నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చారిత్రాత్మక నగరం హైదరాబాద్ మరింత ప్రణాళికాబద్ధంగా తీర్చిదిదేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నామనే సంకేతాన్ని ప్రభుత్వం నిజంచేసిందని,ప్రజలకు అభివృద్ధిని మరింత చేరువ చేసేందుకు, నగరం అభివృద్ధి మరింత వేగంగా జరిగేందుకు బడ్జెట్లో రు.10వేల కోట్లు. మౌళికవసతులకు రు.3,065 కోట్లు. హెచ్ఎండిఏకు రు.500కోట్లు. మెట్రో విస్తరణకు రు.600కోట్లా భారీ నిధులు కటాయించిందని అన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి గడపకు వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని,నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీ,బస్తీలో అభివృధి పనులను సంబంధిత అధికారులతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర గౌడ్. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు..

35వ డివిజన్ కార్యవర్గ సమావేశం

వరంగల్ **జూలై 26 జనం రిపోర్టర్ :** వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 35వ డివిజన్ అధ్యక్షులు వైట్ల గణేష్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ ఇన్చార్జి మంద శ్రీనివాస్ , మెంతుల యాదగిరి , పాల్గొని బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతం చేయాలని డివిజన్ పరిధిలోని అనేక సమస్యలు ఉన్నాయని.ఏ సి రెడ్డి నగర్ మెయిన్ రోడ్డు నుండి పాడి మల్లారెడ్డి నగర్ వరకు గత నాలుగు సంవత్సరముల నుండి కేటీఆర్ రాక సందర్భంగా రోడ్ పని మొదలు పెట్టి , ఆయన వచ్చే రూట్ మార్పు వల్ల అర్ధాంతరంగా రోడ్డు పని ఆపటం జరిగింది. తవ్విన రోడ్ ను అలాగే వదిలీ వేయడం వల్ల ఈ రోడ్ మార్గం లో వెళ్ళే పాదచారులు, వాహన దారులు ప్రమాదాలు జరిగి దవాఖానా పాలవుతున్నారు. అభివృద్ధి పేరుతో స్మశాన వాటికలో మొదలైన పనులు నత్త నడక నడవటం వల్ల స్మశానం వాటికకు వెళ్లేందుకు ,చనిపోయిన వారిని తీసుకు వెళ్లేందుకు రోడ్డు లేక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీ సమస్యలు, వీధి కుక్కల, పందుల సమస్యలు గవర్నమెంట్ స్కూల్లో మధ్యాహ్న భోజనం గురించి, గవర్నమెంట్ హాస్పిటల్స్ లో సిబ్బంది ఉన్నారా? వాళ్లు విధులకు హాజరవుతున్నారా? పేదవారికి వైద్య సహాయం అందుతుందా? చర్చించడం జరిగినది ఇందులో పాల్గొన్నవారు 35వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా పోటీ చేసిన అభ్యర్థి ఇనుముల అజయ్ , డివిజన్ ఉపాధ్యక్షులు పిట్టల వెంకన్న ,సీనియర్ నాయకులు చింతం రాజు, బూతు అధ్యక్షులు దాసి రమేష్ , చింతల నవీన్ ఎండి యూనిస్, చందా రాజు,ఎండి సర్వర్ , చర్ల నవీన్, చితురాల సాయిరాం, సీనియర్ నాయకులు రామ్మూర్తి , సిహెచ్ రాజేశ్వర్ , బండి శీను తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వావిలాల రమాదేవి మృతిపై విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలి ....

దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్...?

జూలై 26 జనం రిపోర్టర్ : బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్ మాట్లాడుతూ వావిలాల రమాదేవి హన్మకొండలోని ఇస్లామియా కళాశాల లో ఇంటర్ మొదటి సంత్సరం చదువుతున్న మైనర్ అమ్మాయిని గుర్రెవుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొంచర్ల ముత్తయ్య కుమారుడు కొంచర్ల ప్రశాంత్ వయసు 25 సంత్సరాలుగల ప్రశాంత్ మైనర్ అమ్మాయినీపెండ్లి చేసుకుంటాను అనినమ్మించి కళాశాల నుండి 2023 పీబ్రవరి 9 తారీకు రోజున గుర్రెవుల గ్రామానికి చెందిన ప్రశాంత్ మైనర్ అమ్మాయి రమాదేవిని ప్రేమ పేరుతో లోబర్చుకొని కొంచర్ల ముత్తయ్య కుమార్డు గుర్రెవుల తీసుకొచ్చి 4 రోజులుకాపురం చేసిన తర్వాత మా తల్లి తండ్రులు కట్నం లేకుంటే నిన్ను వద్దుఅంటూ ప్రశాంత్ కుటుంబ సభ్యులు చిత్ర హించాలు పెట్టుకుంటూ రమాదేవి అమ్మ నాన్న లు లేని సమయం లో స్వంత గ్రామమైన తుపాకులగూడెం ఇంటికి తీసుకొచ్చిఉరిపెట్టారని దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్ అన్నారు వావిలాల రమాదేవి మృతి పై అమ్మ నాన్న లు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినపట్టించు కోకపోవడంతోనే జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చెయ్యడం జరిగింది అని అన్నారు ఇప్పటికైనా మాజీ సర్పంచ్ కొంచర్ల ముత్తయ్య ఫ్యామిలీ పైనా అర కట్నం వేధింపుల కింద కుటుంబసభ్యుల పై కేసు నమోదు చేసి అరెస్ట్ చెయ్యాలని వావిలాల జనార్దన్ అన్నారు ఈ సమావేశం లో అమ్మాయి అన్న వావిలాల సారయ్య బీజేపీ కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జాడి రామరాజు నేత బీజేపీ మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు పలుక గంగ వాసం పల్లి సతీష్ యం ఆర్ పి ఎస్ అధ్యక్షులు కన్నాయిగూడెం చిలివేరు రమేష్ కర్నె గణష్ రాధిక వినోద తదితరులు పాల్గొన్నారు

1999లో భారతదేశ భూభాగాన్ని సంరక్షించడం కోసం ప్రాణత్యాగం చేసిన 527మంది అమరజవానుల త్యాగాన్ని స్మరించుకునే సందర్భమే కార్గిల్ విజయ్ దివస్..!!

నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య..!!

వికారాబాద్ **జూలై 26 జనం రిపోర్టర్ :** నవాబుపేట్ కార్గిల్ విజయ్ దినోత్సవం సందర్భంగా అమరులైన జవానులకు నవాబుపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో నివాళు లర్పించుకోవడం జరిగింది. జమ్మూ కాశ్మీర్ ను ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేసిన పాకిస్థాన్ కుటిల ప్రయత్నాన్ని తిప్పికొట్టిన భారత జవానుల పోరాట పటిమను, సామర్థ్యాన్ని, సమర్పణ భావాన్ని ప్రతిఒక్క భారతీయ పౌరులు ఆదర్శంగా తీసుకోవాలి ప్రాణత్యాగం చేసిన అమర జవానులను స్మరించుకుంటూ నవాబుపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సెల్ అధ్యక్షులు రామక్రిష్ణ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, అనిల్ కుమార్ రాథోడ్, మల్లేశం, నర్సింహా రెడ్డి జనార్దన్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కూరగాయల పంపిణీ చేసిన జనసేన నాయకులు

విఆర్ పురం, **జూలై 26 జనం రిపోర్టర్ :** వి.ఆర్.పురం లో గోదావరి వరద ఉప్పునకు గురవుతున్న రాజుపేట కాలనీ, ధర్మతాళ్లగూడెం వరద బాధితులకు శుక్రవారం జనసేన మండల అధ్యక్షులు మొలకల సాయికృష్ణ కూరగాయలు పంపిణీ చేశారు, మండల కేంద్రంలోని రేషన్ షాప్ లో కందిపప్పు , నూనె పాకెట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులకు ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని సకాలంలో వరద బాధితులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని ఆయన అన్నారు. లో కూరగాయలు పంపిణీ,లో కందిపప్పు పంపిణీ చేయడం జరిగినదాని అన్నారు. ఈ జనసేనా మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రామ్మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి బాగుల అంజనరావు, కొత్తూరి శేషు,యూత్ నాయకులు ముంజపు సాయిరామ్,ముత్యాల దుర్గాప్రసాద్,మండల సహాయ కార్యదర్శి ముంజపు శ్రీరామ్, నవీన్,చక్రపాణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థిని విద్యార్థులకు యూనిఫార్మ్స్ పంపిణీ చేసిన జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి

కాకినాడ జిల్లా, జగ్గంపేట,**జూలై 26 జనం రిపోర్టర్ :** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎస్సీ కాలనీలో గల ఎం పి ఎస్ స్కూల్లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, తదితర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి ఉన్నత చదువుల తో మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ మోహన రావు, జ్యోతుల సత్యమూర్తి, పంతం సత్యనారాయణ, పంతం తమ్మి రాజు (బాబు) జ్యోతుల వీరభద్రరావు, దొడ్డిపట్ల బుజ్జి, కోనేటి వెంకటేశ్వరరావు, కేశినేడి అప్పారావు, జ్యోతుల చక్ర రావు, అడప నానాజీ తదితరులు పాల్గొన్నారు.

మాకు కూడా పరదాలు ఇవ్వండి

వి.ఆర్.పురం, **జూలై 26 జనం రిపోర్టర్ :** ఇప్పటివరకు మాకు పరదాలు ఇవ్వలేదు అని వి.ఆర్.పురం అంబేత్కర్ కాలనీ వాసులు రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ ఐఏఎస్ వారికి తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 2022,2023 సంవత్సరంలో వరదల వచ్చి నప్పుడు మాకు ఎటువంటి పరదాలు కూడా ఎవరికి ఇవ్వలేదు ఇక్కడ 60 కుటుంబాలు నివసిస్తున్నాయని భద్రాచలంలో 54 అడుగులు రీడింగ్ చూపిస్తే ఈ యొక్క కాలనీలో ఉన్నటువంటి ఇళ్లల్లోకి వరద వచ్చి చేరుతున్నది. మేము పునర్వాస కేంద్రాలకు వెళ్లి అక్కడ పాకలు వేసుకోవడానికి మాకు పరదాలు లేక చాలా ఇబ్బందులు పడ్డ సందర్భాలు ఉన్నాయి. వరద తాకిడికి గురవుతున్నారని అనేకమార్లు విన్నవించుకున్న మాకు ఎటువంటి పరదాలు ఇవ్వలేదు అని ఇక్కడి నుండి వెళ్తే కనీసం పాకలు వేసుకోవడానికి పరదాలు ఇవ్వాలని సబ్ కలెక్టర్ ఎస్ ప్రశాంత్ కుమార్ ని గ్రామస్తులు ఒక మెమొరాండం ద్వారా వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఎడ్ల కల్పన రావు , ఎడ్ల శ్రీరామ మూర్తి, బండి మహేష్, చిరుమాళ్ళ కుమార్ స్వామి , గ్రామస్తులు పాల్గొన్నారు

మంచి విద్యను అందించడమే ఉమ్మడి కూటమి ప్రభుత్వం లక్ష్యం సర్పంచ్ అడబాల రామాంజనేయులు

కాకినాడ జిల్లా, గండేపల్లి, **జూలై 26 జనం రిపోర్టర్ :** గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మంచి విద్యను అందించే లక్ష్యంగా స్కూల్ విద్యార్థులకు బ్యాగు, టై, బెల్టు, షూస్ గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు, మండల టిడిపి రైతు అధ్యక్షులు అడబాల భాస్కరరావు చేతుల మీదుగా స్టూడెంట్ కిట్లను పిల్లలకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యను అందించే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థిని కూడా మంచి చదువులు చదువుకుని భవిష్యత్తులో మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉప్పలపాడు అధ్యక్షులు తిరణాల శ్రీ మన్నారాయణ, (చిన్ని)జనసేన గండేపల్లి మండలం కార్యదర్శి తమటం నాగేంద్ర,స్కూల్ చైర్మన్ అడబాల సత్యనారాయణ (బాబీ) లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట ఇంచార్జ్ సాదే నరేంద్ర చాట్ల బాలాజీ, మేడి బోయిన జయబాబు, జగ్గంపూడి వెంకన్న , మామిడాల పద్ద రాజు, దార వెంకన్న , వార్డు మెంబర్లు పంచాయతీ సెక్రటరీ పి నాగమణి, రాయుడు ఏసుబాబు, కూటమి నాయకులు, స్కూల్ ప్రధానో పాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు బకాయిలు చెల్లించి, పని దినాలు పెంచాలి. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం డిమాండ్.

కాకినాడ జిల్లా, జగ్గంపేట **జూలై 26 జనం రిపోర్టర్ :** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పాత బకాయిలు చెల్లించి, పని దినాలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కడితి సతీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు జగ్గంపేట ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి పనిని పరిశీలించడం జరిగింది. ఆ ప్రదేశంలో కూలీలకు మంచినీరు కానీ,వైద్య సదుపాయం కానీ, కల్పించకుండా పనులు చేయిస్తున్నారు అని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం లో ఉపాధి కూలీలకు పని దినాలు పెంచాలని పలుమార్లు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులు విన్నవించుకున్న గాని ఫలితం లేకపోగా ఉపాధి కూలీలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. లిప్రస్తుతం పొత్తులో భాగంగా అధికారం చేపట్టిన తెలుగుదేశ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు గత నాలుగు వారాల బకాయిలు చెల్లించి, 200 రోజులు పని దినాలు కల్పించి, రోజుకి 300 రూపాయల కనీస వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు...

బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై మిషన్ శక్తి 100 రోజుల అవగాహన కార్యక్రమం.

కాకినాడ జిల్లా ,జగ్గంపేట, **జూలై 26 జనం రిపోర్టర్ :** సమాజంలో బాలికలపై జరుగుతున్న అఘా యిత్యాలపై పూర్తి అవగాహన పెంచు కోవాలని జగ్గంపేట ఐసిడిఎస్ సీడీపీవో ఎం.పూర్ణిమ అన్నారు. శుక్రవారం జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మిషన్ శక్తి వంద రోజుల అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిషన్ శక్తి 100 రోజుల కార్య క్రమంలో భాగంగా మహిళలకు, బాలికలకి సంబంధించి చట్టాల గురించి అందరికీ ప్రతి స్కూల్లో, గ్రామ గ్రామాల్లోనూ మండలాల్లోనూ ఈ ప్రోగ్రాం నిర్వహించడం జరుగు తుందన్నారు. బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణా,బాలలపై అఘాయిత్యాలు, బిక్షాటన వంటివి నిర్మూలించాలంటే గ్రామ, మండల స్థాయిలో ఆయా స్కూల్లోనూ అన్ని చోట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మాజీ, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు రామకృష్ణ రాజు, తిరుమల రాజు, మురళిరాజు, కలిదిండి రాజశేఖర్ రాజు, కొలుకులూరి కృష్ణంరాజు, చిత్రపు బాబు, చింతాకుల ఈశ్వరరావు, రాయుడు గోవిందు, చింతాకుల రాజు, రాయుడు వీరబాబు, గంజా శివన్నారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఖాజా నజీముద్దీన్ జనరల్ సెక్రెటరీ మమ్మద్ ముబీన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రుల , ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం....

రామగుండం **జూలై 26 జనం రిపోర్టర్ :**శుక్రవారం స్థానిక తెలంగాణ 2024 ,25 వార్షిక బడ్జెట్ లో భాగంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో మైనార్టీ శాఖ కు 3,003 కోట్లు ప్రవేశపెట్టిన సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఖాజా నజీముద్దీన్, గోదావరిఖని మైనార్టీ పట్టణ అధ్యక్షులు అబీద్, జనరల్ సెక్రెటరీ మమ్మద్ ముబీన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి, ఐటీ శాఖ మంత్రి, మంథని శాసనసభ్యులు దుద్దుల శ్రీధర్ బాబు, రామగుండం శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాగూర్ కి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించి,రామగుండం నియోజకవర్గ మైనార్టీ ప్రజల తరపునుండి రామగుండం నియోజకవర్గ మైనార్టీ ప్రజల తరపునుండి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

నిర్వాసితుల తరపున గలం వినిపించిన మిరియాల శిరీష దేవి

- హర్షం వ్యక్తం చేస్తున్న తెదేపా నాయకులు

వి.ఆర్.పురం, **జూలై 26 జనం రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశంలో ఆఖరి రోజు అయినటువంటి శుక్రవారం నిర్వహించిన సభలో నిర్వాసితుల తరపున గలం వినిపించరు ఎమ్మెల్యే శిరీష దేవి, ఎమ్మెల్యే గా గెలిచి తెలుగుదేశం జెండా ఎగరవేసిన అతి తక్కువ కాలంలోనే తమ సమస్యలు తెలుసుకొని అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లిన రంపచోడవరం నియోజకవర్గం మిరియాల శిరీష దేవి ముంపు మండలాల్లోని 4 మండలాలకు సంబంధించి సబిరి గోదావరి వరదలలో వరద బాధితులుగా ఉన్నటువంటి నాలుగు మండలాలు ప్రజలు పడుతున్న ఇబ్బందులు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అసెంబ్లీలో నిర్వాసితుల తరపున తమ గలం వినిపించిన మిరియాల శిరీష దేవి కి అభినందలు తెలియజేస్తూ మండలంలోని తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్రసంగం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నరు. తెదేపా నాయకులు బుర్ర నగేష్, జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, తెదేపా మండల అధ్యక్షులు ఆచంట శ్రీను, నాయకులు బొర్రా నరేష్, ముత్యాల రామారావు, బీరకా ప్రకాష్ రావు, బొర్రా నరసింహారావు, జంగాల మల్లికార్జునరావు, పెందుర్తి సుదర్శనరావు, ముత్యాల చంద్రశేఖర్, ఆది శ్రీను, ముత్యాల రమేష్, పులి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రైతులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్.....

రామగుండం **జూలై 26 జనం రిపోర్టర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను రైతులకు వివరిస్తూ, రామగుండం నియోజకవర్గాని అన్ని రంగాలలో అభివృద్ధిలో అగ్ర భాగాన నిలిపేందుకు తన వంతు కృషి చేస్తామని, ప్రజలకు హామీ ఇస్తూ,గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందనీ,పాలకుర్తి మండలం లో నెలకొన్న ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి అనే సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారి సతీమణి మానాలి ఠాకూర్ అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండలం లో పరిధిలో పాలకుర్తి మండలం లో పలు గ్రామాల్లో పర్యటించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎటువంటి అవినీతి లేకుండా పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ఈ ప్రభుత్వం నిర్ణయంమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన రైతు రుణమాఫీ పథకం రైతులకు ఏ విధంగా అందాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు కు వివరించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమ అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వం దేయంగా ముఖ్యమంత్రి పనిచే స్తుందన్నారు. రానున్న రోజుల్లో రామగుండం నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామేలను తిరుస్తామని ఎమ్మెల్యే సతీమణి మానాలి ఠాకూర్ హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే సతీమణి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే తొ మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, వారి సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ పాలకుర్తి గ్రామంలో పర్యటించారు...

రామగుండం **జూలై 26 జనం రిపోర్టర్ :** పాలకుర్తి మండల కేంద్రంలో మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించి, మహిళలతో మమేకమై కుట్టు మిషన్ కేంద్రంలో ఇంకా మెరుగైన వసతులు ఏర్పాట్లు చేస్తామని అన్నారు.రేపు పాలకుర్తి మండలంలో జరగబోయే మెడికల్ క్యాంపు గురించి పరిచయం చేస్తూ, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహిళల నుంచి గ్రామ సమస్యల గురించి తెలుసుకొని నోట్ చేసుకొని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

పంద్రాగస్టు కు స్టేడియం సిద్ధం చేయండి..

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన..

విజయవాడ **జూలై 26 జనం రిపోర్టర్ :** ఆగస్టు 15వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న 78వ స్వాతంత్ర నికి కావలసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శుక్రవారం సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీన రాష్ట్రస్థాయి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్య క్రమానికి గవర్నర్, ముఖ్య మంత్రి, మంత్రివర్గం సభ్యులు, అధికారులు ఈ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. గత సంవత్సరం వేడుకల్లో లోటుపాట్లను గుర్తించి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని అధికారులు కు ఆదేశించారు, ఏర్పాట్లపై జిల్లా అధికారులకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అతిథులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా అన్ని డిపార్ట్మెంట్లు సమన్వయంతోకలిసి పనిచేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బిహెచ్ భవాని శంకర్, డిసిపిలు గౌతమ్ శాలి, ఏ బి టి ఎస్ ఉదయ రాణి, కే. చక్రవర్తి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు...

ఓసిపి వన్ లో ప్రవేట్ ఓబి హెచ్ డి ఎంటర్ప్రైజెస్ కంపెనీలో పని చేస్తున్న ప్రైవేట్ కార్మికుడికి బ్లాస్టింగ్ సమయంలో రెండు కళ్ళకు తీవ్ర గాయాలు కాగా కాంట్రాక్టులు ధర్నా చేపట్టారు....

రామగుండం **జూలై 26 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ఓసిపీ వన్ హెచ్ డీ ఎంటర్ప్రైజెస్ ఓబీ కంపెనీ లో రోజువారీగా చేసే బ్లాస్టింగ్ లో గురువారం జరిగిన బ్లాస్టింగ్ లో కాంట్రాక్టు కార్మికుడు ఆడేపు శ్రీకాంత్ కళ్ళలో బ్లాస్టింగ్ పౌడర్ పడి శ్రీకాంత్ రెండు కళ్ళకు తీవ్ర గాయం కాగా, పరిస్థితి విషమించడంతో హుటా హుటిన కరీంనగర్ ప్రవేట్ ఆసుపత్రికి తరలించి, తక్షణ వైద్యం అందించి శ్రీకాంత్ ను డిశ్చార్జ్ చేసి ఇంటి వద్ద దింపి వెళ్ళారు. అది తెలిసిన తోటి కార్మికులు హెచ్ డి ఎంటర్ప్రైజెస్ కంపెనీ వద్ద శ్రీకాంత్ కు మద్దతుగా కాంట్రాక్టు కార్మికులు, కార్మిక సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితుడు శ్రీకాంత్ కు పూర్తి వైద్యం చేయించాలని, అతను కోలుకునే వరకు బాధితుడికి నష్టపరిహారం చెల్లించాలని ధర్నా చేశారు. కార్మికుడు ఆడేపు శ్రీకాంత్ కు రూ. 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలనీ ఐఎన్ టియుసి కాంట్రాక్ట్ కార్మికుల నాయకులు , రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్ డి ఓబీ కంపెనీ పై చర్యలు తీసుకొని బాధిత కార్మికునికి నష్టపరిహారం చెల్లించాలని, హెచ్ డి ఓబీ కంపెనీ పైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

డ్రగ్స్ వద్దు-ప్రాణం ముద్దు....

-గంజాయి, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన....

- సిఐ ఆర్.కృష్ణ....

రామగుండం **జూలై 26 జనం రిపోర్టర్ :** డ్రగ్స్ వద్దు ప్రాణం ముద్దని విద్యార్థులు చెడు అలవాట్లకు ఆకర్షితులై జీవితాలను పాడు చేసుకొకుండా, చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సీఐ కృష్ణ అన్నారు.రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ తెలిపారు .అనంతరం ఆయన మాట్లాడుతూ. గంజాయి తదితర మాదగద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని, విద్యార్థులు గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావద్దని, వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకోవద్దని,అంతేకాకుండా విద్యార్థులు చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేసారు. ఎవరైనా గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలొ రూరల్ ఎస్సై మల్లేష్ ,కళాశాల ప్రిన్సిపాల్ ,కళాశాల విద్యార్థులు, కళాశాల లెక్చరర్స్ , తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సహాయం అందించిన రోటరీ క్లబ్

- మేమున్నామంటూ" తమ సేవా నిరతని చాటుకున్న రోటరీ క్లబ్ సభ్యులు ..
- ప్రకృతి విపత్తుల తరుణంలో ఆదర్శప్రాయంగా ఎంపీడీవో ఫణీంద్ర విధుల నిర్వహణ.
- ఎంపీడీవో ఫణీంద్ర విన్నపానికి స్పందించి సహాయం చేయడానికి ముందుకు వచ్చిన రోటరీ క్లబ్.
- సుమారు 1000 మంది వరద బాధిత కుటుంబాలకు దోమతెరలు,మరో 120 టార్పాలిన్ లు పంపిణీ.

– వి.ఆర్.పురం, జనం రిపోర్టర్ : ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ఉంటామని, వరద బాధితులకు సహాయం చేయడానికి తమ వంతు ప్రయత్నం చేస్తున్నానని స్థానిక ఎంపీడీవో ఫణీంద్ర అన్నారు. గురువారం, శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్ పురం మండల పరిధిలోని గోదావరి వరదల ప్రభావంతో నీట మునిగి గుట్టలపై తలదాచుకుంటున్న వరద బాధితుల కోసం తన వంతు సహాయంగా ఎంతో శ్రమించి నాటు పడవలపై ప్రయాణం సాగించి మరి పునరావాస కేంద్రాలలో పర్యటించి వారికి దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి ప్రజలు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా దోమ కాటు వలన రోగాల బారిన పడుతున్నారని,ఏదో ఒకటి చేసి వారికి దోమ కాటు నుంచి విముక్తి కల్పించాలని ఆలోచించి రోటరీ క్లబ్ వారిని ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. వెంటనే వారు స్పందించి రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ ఇన్కమింగ్ గవర్నర్ రాంప్రసాద్,రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ప్రెసిడెంట్ రమేష్ బాబు,సెక్రెటరీ సుకుమార్ రెడ్డి,రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాస్, రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి ప్రెసిడెంట్ ఈదర శ్రీనివాస్, సెక్రెటరీ పూర్ణచంద్ లు సహాయం చేస్తామని చేయి చేయి కలిపి సుమారు 3 లక్షల రూపాయల విలువ చేసేటటువంటి దోమతెర లను ను,టార్పాలిన్ లను ఎంతో శ్రమించి హైదరాబాదు నుండి విఆర్ పురం మండలానికి ఎన్నో ఇబ్బందులు పడి మరి తీసుకువచ్చారని తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమం చేయడానికి ఏ ఎస్ డి ఎస్ అధినేత మాజీ బాలల హక్కుల కమిషన్ మెంబర్ వి గాంధీ బాబు ఎంతగానో సహాయ సహకారాలు అందించారని వారికి మేము ఎప్పుడు రుణపడి ఉంటామని, పేద ప్రజలకు సహాయం చేయడం సంతోషాన్ని కలిగించిందని ప్రజలకి సేవ చేసుకునే భాగ్యం నాకు కలిగిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి రోటరీ క్లబ్ ప్రజలకు సేవలు అందిస్తూ వస్తుందని తెలిపారు. కానీ ఈ ముంపు మండలాలలో ఈ వరద బాధితులకు సాయం చేయడాన్ని మేము ఎంతగానో సంతోషిస్తున్నామని వారు పడుతున్న కష్టములు మా కళ్ళారా చూసి మేము చాలా బాధపడ్డామని,ఇటువంటి అమాయక గిరిజనులకు, కొండ రెడ్లకు,ప్రజలకు సేవ చేసుకునేటువంటి అవకాశాన్ని మాకు కల్పించి నందుకు ఎంపీడీవో ఫణీంద్ర కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. ఈ సహాయాన్ని పొందిన ప్రజలంతా కృతజ్ఞతలు

తెలియజేస్తూ విఆర్ పురం మండల ఎంపీడీవో మొట్ట మొదటిసారిగా వరద బాధితుల యొక్క సమస్యలను గుర్తించి వారికి ఇలా సహాయ సహకారాలు అందించడం మొట్టమొదటిసారి అని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి అధికారులు మండలంలో ఉండడం మా అందరికీ ఎంతో సంతోషకరమని తెలిపారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి.

- వరద బాధితులకు తక్షణ సహాయార్థం ఐదువేల రూపాయలు ప్రతి ఇంటికి ఇవ్వాలి

- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటి డిమాండ్

వి. ఆర్.పురం **జూలై 26 జనం రిపోర్టర్ :**మండలం లో శబరి గోదావరి వరదలు వచ్చి మండల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వీరిని అన్ని విధాలుగా ఆదు కోవాలని మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు, శుక్రవారం వైకాపా మండల నాయకులు రేఖపల్లి సచివాలయం పక్కన ఏర్పాటు చేసిన వరద పునరావస కేంద్రాన్ని వెళ్లి బాధితులతో మాట్లాడరు. తధానంతరం నాటు పడవలపై వరద ప్రభావిత గ్రామలైన శ్రీరామగిరి వెళ్లి గుట్టలపై గుడరాలు వేసుకొని వున్నా వరద బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ శ్రీరామగిరి గ్రామస్థులందరికి టార్పాలిన్ లు దోమతేరలు, నిత్యావసర సరుకులు, అందించాలని అలాగే ఈ మండలన్ని వరద మండలం గా గుర్తించి వరద బాధితులందరికి తక్షణ సహాయం గా ఐదువేల రూపాయలు ప్రతి ఇంటికి ఇవ్వాలని వరన్నారు, అన్నిటికంటే ముఖ్యంగా ముంపుకు గురి అయ్యో గ్రామాలకు పోలవరం నష్టం పరిహారం అందించి నిర్వసితులను ప్రభుత్వం ఆదుకోవాలని వరన్నారు ఈ కార్యక్రమం లో అరకు పార్లమెంట్ కార్యదర్శి, బొడ్డు సత్యనారాయణ, మండల వైస్ ప్రెసిడెంట్ చిక్కాల బాలు,మండలం నాయకులు ముత్యాల గౌతమ్, చీమల కాంతారావు, రేవు బాలరాజు,మోడెమ్ నరేష్,ముత్యాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

వి ఆర్ పురం, **జూలై 26 జనం రిపోర్టర్ :** మండలంలోని రేఖపల్లి పంచాయతీ గల రేఖపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ పూనం. సరోజినీ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనం. సత్యనారాయణ చేతుల మీదుగా రేఖపల్లి గ్రామం ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది, సర్పంచ్ మాట్లాడుతూ వరదలు రావడంతో ముప్పకు గురైన గ్రామాలు రేఖపల్లి మైదానకి ప్రాంతానికి వచ్చారని వరద వల్ల పది రోజుల నుండి రహదారులు బంద్ అవటంతో రేఖపల్లి గ్రామ వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారి కూడా ముప్పలో ఒక భాగమేనని వారు కూడా ఈ పది రోజులుగా చాలా ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ అధికారులతో మాట్లాడి గ్రామ ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వీర్ల నాగేశ్వరావు, స్టోర్ రాంబాబు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

సఖి వన్ స్టాప్ కేంద్రం ద్వారా అందించే సేవలు విస్తృతంగా ప్రచారం కల్పించాలి.....

-పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్వాడీ నిర్వహణ...

-పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలి...

-సఖి కేంద్రం, అంగన్వాడి కేంద్రం , బాలల రక్ష భవన్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....

రామగుండం **జూలై 26 జనం రిపోర్టర్ :** సఖి వన్ స్టాప్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై విస్తృతంగా మహిళలకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సఖి కేంద్రం, తెనుగు వాడలోని అంగన్వాడీ కేంద్రం, శ్రీనివాస థియేటర్ సమీపంలో గల బాలల రక్ష భవన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజంలో మహిళలు ,బాలికలు ఎదుర్కొంటున్న వివిధ వేధింపులు, హింస ల నుండి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి సఖి వన్ స్టాప్ సెంటర్ కృషి చేస్తుందని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా సఖి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలకు ప్రచారం కల్పించాలని, ప్రతి మహిళకు సఖి కేంద్రం పట్ల అవగాహన వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. సఖి వన్ స్టాప్ కేంద్రం ద్వారా బాధిత మహిళకు తక్షణ సహాయంగా కౌన్సిలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, న్యాయ సహాయం, పోలీస్ సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తాత్కాలిక వసతి పొందిన వారికి కిట్లను కూడా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేయాలని, ఇందులో భాగంగా ప్రతిరోజు నిర్దేశించిన కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో రెగ్యులర్ గా పిల్లల ఎదుగుదలను మానిటరీ చేయాలని కలెక్టర్ సూచించారు. బాలల రక్ష భవన్ పరిశీలించిన కలెక్టర్ సంబంధిత కార్యాలయం రికార్డులు ఆన్ లైన్ లో నమోదు చేయాలని , భవన్ నుంచి చేపట్టాల్సిన హోమ్ విజిట్ లను తెలియజేస్తూ బోర్డు ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ గా హోమ్ విజిట్ చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న సఖి కేంద్రం భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రహరీ గోడ, గేట్ ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ ఉన్న పనులు త్వరితగతిన పూర్తిచేసి సఖి కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రంగంపల్లిలో ఉన్న బాయ్స్ హాస్టల్ ను కలెక్టర్ సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,సిడిపిఓ కవిత, సఖి సెంటర్ కో ఆర్డినేటర్ స్వప్న,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ మెకానికల్, సివిల్ రంగాలదే!

షార్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ గ్రూప్ డైరక్టర్ పీ.గోపీక్రిష్ణ .

పొన్నూరు **జూలై 26 జనం రిపోర్టర్ :** రాబోవు కాలంలో ఆటోమేషన్ రంగంలోని మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్ రంగాల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని షార్ (శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్) మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ గ్రూప్ డైరక్టర్ పీ.గోపీక్రిష్ణ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ముఖ్య అతిథిగా విచ్చేసిన షార్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ గ్రూప్ డైరక్టర్ పీ.గోపీక్రిష్ణ మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులకు ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకట్రానిక్స్, రోబోటిక్స్, స్పేస్ క్రాఫ్ట్ డిజైన్‌లో గల ఉన్నత సాంకేతిక నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. కోర్ ఇంజినీరింగ్, స్పేస్ టెక్నాలజీ రంగాలలో గల ఉద్యోగ అవకాశాలను విద్యార్థులతో పంచుకున్నారు. తయారీ రంగంలో మిగిలిన ప్రపంచ దేశాలు ప్రస్తుతం వెనుకంజలో ఉన్నాయని, మన దేశం తయారీ రంగంలో అగ్రగామిగా నిలవడానికి ఇదే సరైన సమయ మన్నారు. రాబోయే రోజుల్లో రోబోటిక్స్, ప్రోడక్ట్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్, మెడికల్ ఇనుస్ట్రుమెంటేషన్ కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆటోమొబైల్స్, వ్యవసాయం, హాస్పిటల్స్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అన్ని రంగాలలోను రోబోలను వినియోగిస్తారని తెలిపారు. వాహనాలను కూడా రోబోలే నడుపుతాయని పేర్కొన్నారు. ప్రపంచ అవసరాలకు తగ్గట్లు విద్యార్థులు పరిశోధనలకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు నలుగురు అంతకు మించి సమూహాలుగా ఏర్పడి నూతన ఆవిష్కరణలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓసిపి -1 బ్లాస్టింగ్ లో గాయపడిన కాంట్రాక్టు కార్మికునికి మెరుగైనా వైద్యం అందించాలి....

-ప్రవేట్ ఓబి హెచ్ డి ఎంటర్ప్రైజెస్ రక్షణ చర్యలు పాటించని యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి....

-ఈసంపల్లి రాజేందర్,ఈదునూరి రామకృష్ణ ఐఎఫ్టియు డిమాండ్....

జూలై 26 జనం రిపోర్టర్ : ఆర్ జి త్రీ ఓసిపి-1 ఓబి హెచ్డి కంపెనీ లో జూలై 25వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట 55 నిమిషాలకు బ్లాస్టింగ్ కార్మికులు ఓల్స్ లో బ్లాస్టింగ్ మందు నింపిన తరువాత ఏర్పడ్డ ఫైరింగ్ వల్ల అక్కడే పని చేస్తున్న బ్లాస్టింగ్ కాంట్రాక్టు కార్మికుడు రామగిరి మండల పన్నూరు గ్రామస్తుడు ఆడెపు శ్రీకాంత్ పై ఫైర్ అవుతున్న మందు పడడం వల్ల రెండు కళ్ళల్లో ,శరీరంపై పడి బొబ్బలు ఏర్పడి కాలడం జరిగింది. ఇతనికి మెరుగైన వైద్యం ఉచితంగా అందించి, అతనికి రూ. 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలనీ, ఆ కుటుంబానికి ప్రతి నెల వేతనాలు చెల్లించాలని, ఓ సిపి -1 ఓబి హెచ్డి కంపెనీ యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.అదేవి ధంగా గతంలో కూడా మిస్హైరై ఇదే ఓసిలో 2020 సంవత్సరం లో జరిగింది. తిరిగి మళ్లీ ఇప్పుడు ప్రమాదం జరిగింది. కాబట్టి దీనిపై డిడిఎంఎస్ తో పూర్తిస్థాయి విచారణ జరిపించాలని, సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.అదేవిధంగా రక్షణ విషయంలో ఓబీ యజమాన్యాలు అనుసరిస్తున్న పద్ధతిని ప్రిన్సిపుల్ ఎంప్లాయర్ గా సింగరేణి యాజమాన్యం పూర్తి గా నేటికీ వైఫల్యం చెందుతుంది కాబట్టి, వీరిపై కూడా తగు చర్యలు తీసుకునే విధంగా సింగరేణి ఎండి పూర్తి బాధ్యత తీసుకొని విచారణ చేయాలని, తిరిగి ఇలాంటి ప్రమాదాలు మరల జరుగ కూడదని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నాం అని ఐఎఫ్టియు నాయకులు ఈసంపల్లి రాజేందర్,ఈదునూరి రామకృష్ణ తెలిపారు.

నెల్లిపాక లో వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

ఎటపాక **జూలై 26 జనం రిపోర్టర్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో ఇటీవల వరదలకు ముంపున గురైన ఇటుకల బట్టిలా కుటుంబాల వారికి ప్రభుత్వం తరపున రంప చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి భాస్కర్ గారి ఆదేశాల మేరకు నిత్యవ సరకులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వరద బాధితులు మాట్లాడుతూ ఇక్కడ మాకు రేషన్ కార్డు లేకపోయినా మమ్మల్ని పట్టించుకోని నిత్యవసర సభ్యులు అందించిన తెలుగుదేశం ప్రభుత్వానికి మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే దంపతులకు కి కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కిలారి వెంకటేశ్వర రావు, జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏలూరు వెంకన్న ,వార్డు మెంబర్ వుకే శంకర్ నెల్లిపాక విఆర్వో, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అమరుడు కామ్రేడ్.రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగిధాం...!

సిపిఐ ఎం ఎల్, మాస్ లైన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్....

రామగుండం **జూలై 26 జనం రిపోర్టర్ :**శుక్రవారం సిపిఐ. ఎం ఎల్, మాస్ లైన్ కేంద్రం కంట్రోల్ కమిషన్ ఛైర్మెన్, కేంద్రం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అమరుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంతాప సభ సిపిఐ ఎం ఎల్, మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో...ఎన్టీపీసీ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు సిపిఐ మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్నఅధ్యక్షత వహించగా, ముఖ్య వక్తగా సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ. అయనది ఐదు దశాబ్దాల విప్లవ జీవితం ఎన్నో అటుపోట్ల మధ్య, సిద్ధంత వైరుధ్యాల మధ్య రాటు తేలిన మనిషే అతడు. ఎన్నో నిర్భంధాలను బెదిరింపులనూ, ఎన్కౌంటర్ , జైళ్ళనూ దిక్కరించి, ఉద్యమ జెండాను తమ భుజన మోసిన విప్లవోద్యమ నాయకుడు. ఆయనే కామ్రేడ్.రాయల చంద్రశేఖర్. ఉద్యమ బాట నర్లేరు మీద నడకలా సాగలేదు అనేక సాధక బాధకాల మధ్య సాగింది. ముఖ్యంగా ప్రజా ప్రతిఘటన పోరాటాలు నిర్వహిచాడు. కామ్రేడ్. రాయల చంద్రశేఖర్ 50ఏండ్ల విప్లవ జీవితం ఎంతో గొప్పది, అచరణియమైనది, అనుసరణియమైనది. పార్టీకి కట్టుబడి, నిబద్ధతగా పనిచేయడం అమోఘమైనది. రాజకీయంగా, సిదంతాపరంగా సరైన ప్రజాపంథా కోసం నిలబడ తిరు అచరణిఎమైనది, యాభై ఏళ్ళపాటు ఎన్నో అటుపోట్లనూ, దాడులనూ, విమర్శలనూ, వేధింపులనూ, ఎదుర్కొని, తట్టుకొని ధైర్యంగా నిలబడిన కామ్రేడ్. రాయల చంద్రశేఖర్ ఆశయాలను ప్రతి కార్యకర్త కొనసాగించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న అధ్యక్షత జరిగిన ఈ సభలో, సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శితో కల రమేష్ , పార్టీ జిల్లా నాయకులు గూడూరు వైకుంఠం ఆడేపు శంకర్ పెండ్యాల రమేష్ ,కోడిపుంజుల లక్ష్మి ,కట్ట తేజేశ్వర్, గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, తూల్ల శంకర్ మార్త రాద కలువల రాయమల్లు, ఇనుగాల రాజేశ్వర్ పాటు తదితరులు పాల్గొన్నారు.

ముంపు మండలాలపై గళమెత్తిన ఎమ్మెల్యే శిరీష దేవి పై హర్షం వ్యక్తం

,వీ.ఆర్.పురం **జూలై 26 జనం రిపోర్టర్ :** రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, అసెంబ్లీలో ముంపు మండలాల ప్రజల సమస్యలపై విపులంగా మాట్లాడినందుకు మండల టిడిపి నాయకులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అయిన తర్వాత ఏ ఎమ్మెల్యే కూడా అసెంబ్లీలో ఏ ఒక్కసారి అవకాశం వచ్చిన సరే ఈ ప్రాంత ప్రజల సమస్యలను విపులంగా అసెంబ్లీలో చర్చించలేదని, ఎంతసేపు ముఖ్యమంత్రిని పోగడటం, నాయకులను పోగడటం తప్పా, పక్కన ఉన్న మండలాలను సమస్యలు ఏకరు పెట్టలేదని, 2019 నుంచి ఇప్పటివరకు కూడా ఇలానే జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఈ ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి ముంపు మండలాల ప్రజల పడుతున్న బాధలు ఏమిటి, ఆర్ అండ్ ఆర్ బాధలు ఏమిటి, వైద్య సంబంధమైన బాధలు ఏమిటి, విద్యాసంబంధమైన బాధలు ఏమిటి, ఆమెకు ఇచ్చిన అతి కొద్ది సమయంలో అది మించిపోయినప్పటికీ రెండోసారి మళ్లీ రెట్టింపు సమయాన్ని తీసుకొని అసెంబ్లీలో మా యొక్క నాయకుడికి ఒకే ఒక్క వాక్యంలో మిగతా విషయాలను చాలా విపులంగా చెప్పారని, ఇటువంటి ఎమ్మెల్యే ను మాకు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఎమ్మెల్యే ఇక్కడి విషయాలను పూలం కుశంగా అసెంబ్లీలో చర్చించినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు ముంపు మండలాలపై దృష్టి పెట్టారని, తక్షణ సాయం కింద వరద బాధితులకు ?3,000 ప్రభుత్వ సహాయం కింద అందించమని ప్రకటించారని, దేనికి మండల టీడీపీ తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని అసెంబ్లీలో ప్రస్తావించిన ఇటువంటి ఎమ్మెల్యేని అందించినందుకు మరొక్కసారి తెలుగుదేశం పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, సీనియర్ నాయకుడు బొర్రా నరసింహారావు రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు జంగాల మల్లికార్జునరావు, ముత్యాల చంద్రశేఖర్, పెందుర్తి సుదర్శనరావు, బీరపు ప్రకాష్ రావు, ముత్యాల రమేష్ బొర్రా సూరి, బొర్రా ఆది, పులి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన.

పొన్నూరు **జూలై 26 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని శ్రీరామ హై స్కూల్ లో శుక్రవారం విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. పొన్నూరు ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామల పాల్గొని మాట్లాడుతూ 18 సం. నిండిన తరువాత వివాహం చేసుకోవాలన్నారు. బాల్యవి వాహాల వలన శారీరక సమస్యలు వస్తాయని ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎం ఎస్ కె దివ్య, అంగనవాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ పై ఎంపిపి సమీక్షా సమావేశం

రాజవొమ్మంగి, **జూలై 26 జనం రిపోర్టర్ :**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలో కింద్ర పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం స్థానిక సర్పంచ్ బూసరి సత్యనారాయణ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది,వైద్య సిబ్బంది తదితర వారితో పారిశుధ్యం కొరకు ఆయన సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి రాజవొమ్మంగి మండలం ఎంపిపి గోము వెంకటలక్ష్మి హాజరై శానిటేషన్ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ గత పది రోజులుగా ఎడతెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో పలు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రైనేజీ,రోడ్లుపై పారిశుద్ధ్యం,త్రాగునీటి తదితర సమస్యలు సత్వరం పరిష్కరించాలన్నారు ఈ నెల 25 తేదీ నుంచి ఆగస్ట్ 10 వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ మండలంలోని అన్ని గ్రామాల్లో చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు అనంతరం కింద్ర గ్రామంలో ప్రధాన డ్రెయిన్లు,నీరు నిల్వలు ఉన్న పలు ప్రాంతాల్లో ఆమె మరియు సిబ్బంది లిక్విడ్ బ్లీచింగ్ జల్లుతూ తమ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని గ్రామస్తులకు ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సూరిబాబు,గోవింద్ విద్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి శివ,సచివాలయం సిబ్బంది శ్రావణి, అప్పారావు, శాంతి, ఎఎన్ఎం వెంకటలక్ష్మి, అనివిరెడ్డి కాశీ,ఆశా వర్కర్లు,అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

తక్కువ బరువుతో కవలలు జననం మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలింపు:డాక్టర్ సుష్మా

రాజవొమ్మంగి **జూలై 26 జనం రిపోర్టర్ :**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి గ్రామంలోని స్థానిక కన్నయమ్మపేట లో నివాసం ఉంటున్న పప్పుల దివ్య, బాబురావు దంపతులకు శుక్రవారం ఇద్దరు కవలలు పుట్టారు పుట్టిన పిల్లలు తక్కువ బరువుతో పుట్టడంతో పాటు నెలలు నిండకుండా 7వ నెలలో పుట్టడంతో మెరుగైన వైద్య చికిత్సలు కొరకు కాకినాడ జిజిహెచ్ కు ఐటీడిఎ అంబులెన్స్ ద్వారా తరలించడం జరిగిందని రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సుష్మా తెలిపారు ఈవిషయంపై ఆమె మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరీ అయిందని గర్భిణీగా ఉన్నప్పుడు మెరుగైన వైద్య చికిత్సలు కొరకు ఆమె కాకినాడ జిజిహెచ్ ప్రభుత్వ ఆసుపత్రిలో 18 రోజులు ఉండి రావటం జరిగిందని తెలిపారు,ఏడిఎంహెచ్ఓ శిరీషా సూచనలతో మెరుగైన వైద్యం కోసం తల్లి బిడ్డలను కాకినాడ ప్రభుత్వాసుపత్రికి పంపిచడం జరిగిందని పేషెంట్ తోపాటు సూపర్వైజర్ లక్ష్మమ్మ, ఆశా వర్కర్ చెల్లయమ్మ లను కూడా పంపించటం జరిగిందని ఆమె తెలియజేశారు

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోండి...!!

-ప్రభుత్వ ఉద్యోగులు తప్ప..!! కూలీలతో పాటు అందరు అర్హులే...!!

-తెల్ల రేషన్ కార్డు తప్పని సరి..!! ఏడాదికి రూ 22 మాత్రమే...!!

-5 సం రాలు ఒకేసారి చెల్లించాలి,కేవలం 110/-రూ.. మాత్రమే..!!

-అవగాహన పెంచుకుందాం..!! అందరికీ చేరేలా చేయండి..!!

వికారాబాద్ **జూలై 26 జనం రిపోర్టర్ :** 18 నుండి 55 సంవత్సరాలు ఉన్న స్త్రీ,పురుషులు అర్హులు. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన,ఇతరులైన ఇందులో చేరవచ్చు. రేషన్ కార్డు,ఆధార్ కార్డు,జిరాక్స్ జత చేయాలి. బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలి. ప్రయోజనాలుజి పాలసీదారు సహజ మరణం పొందితే రూ.1,30,000/-రులు ఇన్సూరెన్స్ .అలాగే ప్రమాద వశాత్తూ మరణం వల్ల రూ.6,00000/- ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా 30,000/-రూ,, ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు 30,000/-రూ,,చొప్పున వచ్చే అవకాశం ఉంది. ఒక్క సంవత్సరం పాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50% వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు,అదే 100% ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉంది. ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110/-రూ.చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు చెల్లించనక్కర్లేదు.అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి 22/-రూ,, అన్నమాట వెంటనే మీరు,మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు,బంధువు లందరిని చేర్పించండి. ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి. కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారిని(లేబర్ ఆఫీసర్) ఎమ్మార్వో/ ఎంపీడీవో గార్లను సంప్రదించండి. చివరగా ఒక్క మాట ఈ పథకంలోకి చాలా మంది.....కార్మికులు మాత్రమే చేరవచ్చని అనుకుంటారు. అది కానే కాదు.తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే... మీ అందరికీ విన్నపము జోక్స్,కార్టూన్లు పంపే బదులు ఈ మెసేజ్ పంపితే జనం అందరూ తెలుసుకుంటారు. మీకు ఎన్ని గ్రూప్స్ ఉన్నాయె వాటన్నిటికీ సెండ్ చేయండి (లేదా)ఈ సమాచారం ని కనీసం 3 గ్రూప్ కు పంపించండి. ఎందుకంటే చాలా మంది అనారోగ్యంతో బాధపడుతున్నారు.50 నుండి 60 స0 లోపు చనిపోతున్నారు.

చిన్నారి చికిత్సకు లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి చేయూత

చొప్పదండి, **జూలై 26 జనం రిపోర్టర్ :** మండలం లోని భూపాల పట్నం గ్రామానికి చెందిన మాచర్ల అనిల్ కూతురు మాన్సీ(6సం"లు)కి అపోలో హాస్పిటల్ హైద్రాబాద్ లొ ఓపెన్ హార్ట్ సర్జరీ కొరకు లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి సభ్యులు,లీడర్స్ దాతల సహకారంతో 14,000/- సేకరించి సర్జరీ నిమిత్తం హైదరాబాద్ లో చిన్నారి తండ్రి మాచర్ల అనిల్ కి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా 320జి రెండవ ఉప గవర్నర్ మోర భద్రేశం,రీజియన్ చైర్మన్ తన్నీరు రాజేందర్,లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఉపాధ్యక్షుడు గొల్లపెల్లి నరేష్,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కొల్లూరి జితేందర్ పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి..!!

-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తా దగ్గర ధర్నా చేయడం జరిగింది..!!

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్..!!

వికారాబాద్ **జూలై 26 జనం రిపోర్టర్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిన్న ప్రవేశపెట్టిన టువంటి బడ్జెట్ సమావేశాల్లో విద్యా రంగానికి 21. 292 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలంటే అధిక నిధులు కేటాయించాలి అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్నటువంటి విద్యార్థులకు మౌలిక సదుపాలన టాయిలెట్స్ మరుగుదొడ్లు నిర్మించడానికి మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కి అధిక నిధులు ఇవ్వాలని మెస్ కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలని ఎస్ఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేయడం జరిగింది లేనిపక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అక్బర్ జిల్లా కార్యదర్శి సతీష్ తేజ కార్తీక్ రెహమాన్ మహేందర్ రెడ్డి తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కుమార స్వామి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు..

రంగారెడ్డి జిల్లా,**జూలై 26 జనం రిపోర్టర్ :** శేరిలింగంపల్లి మండలం, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కందికొండ కుమారస్వామి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ అన్నారు.తేది 25-7-2024 నాడు వరంగల్ పట్టణంలో జరిగిన ప్రజా ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం గుండె నొప్పితో మరణించిన కందికొండ కుమారస్వామి, చిత్రపటానికి స్టాలిన్ నగర్ లో మైదం శెట్టి రమేష్, పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాలకవర్గాల అనుసరించే ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి గీసుకొండ మండల ప్రాంతంలోని అనేక గ్రామాలతో పాటు వరంగల్ జిల్లాలో అలుపెరుగని ప్రజా పోరాటాలు చేశారని అన్నారు. ఎం సి పి ఐ యు పార్టీని, కార్యక్రమానికి బలోపేతం చేయడానికి ఎనలేని కృషి చేశారని గుర్తు కమ్యూనిస్టు పార్టీ ఆశయానికి కట్టుబడి నిరంతరం ప్రజల నోట్లో నాలుకల జీవించిన కుమారస్వామి ఆశయా సాధనకై ప్రస్తుత మతోన్మాద,అవకాశవాద తప్పుడు రాజకీయాలను ఎండకట్టడానికి ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వనం సుధాకర్,గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్,కమిటీ సభ్యులు తాండ్ర కళావతి,పి. భాగ్యమ్మ,ఇస్లావత్ దశరత్ నాయక్, మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు గూడ లావణ్య,యం రాణి,ధార లక్ష్మి మరియు పి విజయలక్ష్మి,కే.సాలమ్మ, వెంకటాచారి,సాగర్ తదితరులు పాల్గొన్నారు...

ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం కాంట్రాక్టర్ కార్మికులు సమస్యల పరిష్కారం లో కక్ష సాధింపు ధోరణి విడనాడాలి.....

రామగుండం **జూలై 26 జనం రిపోర్టర్ :**శుక్రవారం హైదరాబాద్ అసిస్టెంట్ లేబర్ కమీషనర్ వద్ద ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం , కాంట్రాక్టర్, యూనియన్ ప్రతినిధుల మధ్య కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన అసిస్టెంట్ లేబర్ కమీషనర్ కి వివరించడం జరిగింది. ఇప్పటికి ఐదుసార్లు చర్చలు జరిగినప్పటికీ కాంట్రాక్టర్స్, ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం మొండిగా వ్యవహరించడం వలన సమస్యల పరిష్కారానికి ఏలాంటి పురోగతి లేనందున చర్చలు వాయిదా పడ్డాయి. ఇప్పటికైనా కార్మికుల సమస్యల పరిష్కారం లో మొండితనం విడనాడి కార్మికులకు తగిన న్యాయం చేయాలని, లేనియెడల జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు ఆర్.ఎఫ్.సి.ఎల్ యాజమాన్యం, కాంట్రాక్టర్ లే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నాం జరిగిన చర్చలలో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ఐఎఫ్టియు ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్, ఐఎఫ్టియు.ఆర్ ఎఫ్ సి ఎల్ బ్రాంచ్ నాయకులు తిప్పని రాంకీ , కే రూపేష్, మానుక మధుకర్, పయ్యావుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలపై నేడు సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

వికారాబాద్ **జూలై 26 జనం రిపోర్టర్ :** తెలంగాణ రాష్ట్ర పంచా యతీ ఎన్నికలపై ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించ నున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపుపై ఆయన చర్చించనున్నట్లు తెలుస్తోంది. కులగణన జరిగితేనే రిజర్వే షన్ల పెంపు చేయాలన్న సుప్రీం ఆదేశాలతో సాధ్యా సాధ్యాలను ఆయన పరిశీలించనున్నారు. మరోవైపు గ్రామపంచా యతీల టర్మ్ ముగిసి ఆరు నెలలు కావొస్తుంది. దీంతో ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకుంటారని సమాచారం...

వసతి గృహం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు.

పొన్నూరు **జూలై 26 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని బీసీ హాస్టల్ వసతి గృహంలో శుక్రవారం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు జరిగాయి. సాంబశివ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ హుస్సేన్ పాల్గొని విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ప్రతి విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశు భ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. భోజనానికి ముందు శుభ్రముగా చేతులు కడుక్కొని తినాలని అన్నారు. దోమలు కుట్టకుండా వసతి గృహంలో దోమతెరలు వాడాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని శరీరంలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైన యడల అర్బన్ హెల్త్ సెంటర్ ను సంప్రదించాలని ఆయన సూచించారు. అవసరమైన విద్యార్థులకు ముందస్తుగా జ్వరం రాకుండా మందులను పంపిణీ చేశారు. అనంతరం వసతి గృహములో వండిన భోజనాన్ని , మౌలిక వసతులు పరిశీలించారు. హాస్టల్ వార్డెన్ వీరాస్వామి పాల్గొన్నారు.

ఇల్లాలు ఆరోగ్యమే ఇంటికి సౌభాగ్యం

-మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇల్లు బాగుంటుంది

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

రామడుగు, **జూలై 26 జనం రిపోర్టర్ :** మహిళలు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని,వారు బాగుంటేనే ఆ ఇల్లు బాగుంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.శుక్రవారం రామడుగు మండలం వెదిర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.శుక్రవారం సభను మహిళలంతా వినియోగించుకోవాలని, ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. గర్భిణీలు, మహిళలు ఆరోగ్య సమస్యలతో పాటు ఇతర సమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని తెలిపారు.కష్ట సుఖాలను ఒకరికొకరు చెప్పుకునే అవకాశం ఉందని, దీంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. శుక్రవారం సభకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్యులు, మిగతా సిబ్బంది అందరూ హాజరవుతారని చెప్పారు. మహిళలు ప్రతిరోజు పోషకాహారాన్ని తీసుకోవాలని, ప్రతి నెలకు ఒకసారి ప్రభుత్వాసుపత్రు లకు వెళ్లి చెక్ అప్ చేయించుకో వాలని సూచించారు. ఆరోగ్యం పై నిర్లక్ష్యంగా ఉండవద్దని, మహిళలు బాగుంటేనే ఆ ఇల్లు చక్కగా ఉంటుందని పేర్కొన్నారు.

మహిళలకు అన్ని వైద్య పరీక్షల నిర్వహించాలి..

ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రాల్లో మహిళలందరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని, మహిళలందరూ కవర్ అయ్యేలా చూడాలని సూచించారు. బీపీ, షుగర్, థైరాయిడ్, హిమోగ్లోబిన్, తదితర వైద్య పరీక్షలు లతోపాటు అవసరమైన స్కానింగ్ లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిల్లో వీటిని ఉచితంగానే చేస్తారని చెప్పారు. అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. ప్రభుత్వం ప్రవేట్ కు దీటుగా ప్రభుత్వాసుపత్రిల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని, వీటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. హిమోగ్లోబిన్ పెరిగేందుకు మంచి పోషకాహారం తీసుకోవాలని మహిళలకు సూచించారు. ప్రతి విషయంపై ఎక్కువగా ఆలోచిస్తే లేనిపోని ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్డిఓ శ్రీధర్, బీసీడీవో అనిల్ ప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, తహసిల్దార్ భాస్కర్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చలం పాలెం నుండి కాటుక పల్లి జాతీయ రహదారి వరకు అటవీ ప్రాంతంలో రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చిన జాయింట్ కలెక్టర్:

ఎటపాక **జూలై 26 జనం రిపోర్టర్ :**ప్రతి సంవత్సరం వస్తున్న వరదల వలన నందిగామ, మురుమూరు, కామన్ తోగు, చలంపాలెం, బండారుగూడెం, ఎర్రగట్టు, సాలెబుడప, చింతలపాడు, జగ్గవరం, తదితర గ్రామాల ప్రజలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయి, నిత్యవసర సరుకుల కొరకు, ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు పొందలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఇబ్బందుల నుండి బయటపడాలంటే, బాహ్య ప్రపంచంతో సంబంధాలు కొనసాగాలంటే ఈ గ్రామాల వారికి ప్రత్యామ్నాయ రహదారి అవసరమవుతుందని, సిపిఎం పార్టీ ఎటపాక మండల కమిటీ నాయకులు నేడు అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. దీనికి స్పందించిన జాయింట్ కలెక్టర్ అటవీ అధికారులతో మాట్లాడి, రహదారి నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇవ్వడ

సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల లో ఆషాడ మాసం మెహందీ(గోరింటాకు) ఉషవం

ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ

హసన్ పర్తి మండలంజూలై 26 జనం రిపోర్టర్ : సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాం కర్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గోరింటాకును అరచేతులకు పెట్టుకొని అలంకరణ చేసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు,ఆచారాలు చాలా గొప్పవని వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత నేడు ఎంతగానో ఉన్నదని అందుకు విద్యార్థులకు ఈ గోరింటాకు అలంకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినాము అని తెలియజేసినారు. ఈ ఆషాడ మాసంలో మహిళా సోదరీమణులు చేతులకు కాళ్లకు గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారంగా పూర్వకాలం నుండి స్థిరపడింది.ఇది అలంకరణలో భాగంగా భావించిన గోరింటాకు పెట్టుకోవడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.ఇది ఆయుర్వేద మొక్క.ఈ ఆషాడ మాసంలో వర్షాల వల్ల గాలిలో, నీటిలో తేమశాతం అధికంగా ఉండి అనేక సూక్ష్మ క్రిములు వాతావరణంలో ఏర్పడి చేతులు పాదాల ద్వారా శరీరంలోకి ప్రవేశించి అనేక వ్యాధులను కలుగజేస్తాయి. గోరింటాకు పెట్టుకోవడం వలన మన చర్మానికి రక్షణ కవచంగా ఏర్పడి వ్యాధులు రాకుండా నిరోధిస్తోంది. అంతేకాకుండా మానసిక ఒత్తిడిని శరీరంలోని వేడిని తగ్గించడంలో విశేషంగా ఈ మొక్క తోడ్పడుతుంది .మన పెద్దవారు ఏం చెప్పినా దూరదృష్టితో ఆలోచించి చెబుతారు. ఈ గోరింటాకు చెట్టును ఆషాడమాసంలో ఎవరు పూజించిన గోరింటాకును ఎవరు పెట్టుకున్నా వారికి సకల సంపదలు సుఖసంతోషాలు చేకూరి వారి జీవితం సంతోషకరంగా గడుస్తుందని తెలిపినారు.అంతేకాకుండా రామాయణంలో అశోక వనంలో ఉన్న సీత గోరింటాకు చెట్టును పూజించి తన కష్టాలు గట్టెక్కించమని ప్రార్థించినదని పూర్వీకులు చెబుతారు.ఆ విధంగా మన పాఠశాలలో గత మూడు సంవత్సరముల నుండి ఈ మెహందీ కార్యక్రమం ను నిర్వహిస్తున్నామని విద్యార్థులుగా మీరు పై విషయాలన్నీ గమనించి మన మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, అచ్యుత్ రెడ్డి, వెంకట్,వై అరుణ, సిహెచ్ సంధ్య,రాధాకుమారి, ప్రవళిక సబిహాబేగం,మౌనిక, దేవిక, అఖిల,సుచిత్ర,ఎస్ఎస్ సంధ్య,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

సింగరేణి లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన లాభాలలో 35 శాతం వాటా కార్మికుల కు చెల్లించండి....

-సింగరేణి అన్ని ఏరియాల్లో ఈ.ఎస్.ఐ హాస్పిటల్స్ ఏర్పాటు కు చొరవ చూపండి....

-కాంట్రాక్టు కార్మికుల కు అన్ని బ్యాంకుల ద్వారా 30 లక్షల ప్రమాద బీమా వర్తింపజేయాలి....

-సి అండ్ ఎం డి కి వినతి పత్రం ఇచ్చిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు....



రామగుండం జూలై 26 జనం రిపోర్టర్ : సింగరేణి కి 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నికర లాభాల నుంచి ప్రోత్సాహం కింద 35 శాతం వాటా కార్మికులకు, ఉద్యోగులకు చెల్లించాలని, సి అండ్ ఎం డి బలరాం నాయక్ కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ లు వినతి పత్రం అందజేస్తూ కోరారు. శుక్రవారం హైదరాబాద్లో సింగరేణి భవన్ లో సి అండ్ ఎం డి కి వినతి పత్రం ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ. సింగరేణి లో గత 24 సంవత్సరాలుగా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడం ద్వారా సంస్థ లాభాలను ఆర్జిస్తుందని వారు తెలిపారు . సింగరేణి లో ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, కార్మిక సంఘాలు చేసిన సమిష్టి కృషి వల్ల బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో 2023-24 సంవత్సరానికి 70 మిలియన్ టన్నుల సాధించగలమని, కంపెనీ ద్వారా అధిక లాభాలను కూడా ఆర్జిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా సింగరేణి లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిందని, 2222.46 కోట్ల లాభాలను ఆర్జించిందని వారు గుర్తు చేశారు. గత ముఖ్యమంత్రి, ప్రభుత్వం కంపెనీ ఆర్జించిన పన్ను తర్వాత లాభాలలో 32 శాతం వాటా ను యూనియన్ నాయకులు చేసిన డిమాండ్ మేరకు ఉద్యోగులు, సిబ్బందికి ప్రత్యేక ప్రోత్సాహకంగా అక్టోబర్ 16, 2023న బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లించారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి 70 మిలియన్ టన్నుల కు చేరుకునే అవకాశం ఉందని, అత్యధిక లాభాలను కూడా వచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు, రాబోయే సంవత్సరాల్లో మరింత ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించడానికి వారిని ప్రేరేపించేందుకు ఉద్యోగులకు, సిబ్బందికి ప్రత్యేక ప్రోత్సాహకం కింద నికర లాభాలలో కనీసం 35 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రకటించడానికి ఏర్పాట్లు చేస్తూ, వెంటనే చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించేందుకు అన్ని ఏరియాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ.ఎస్.ఐ హాస్పిటల్ లు ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని వారు కోరారు. అలాగే సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని అన్ని బ్యాంకుల లో వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు వంగ వెంకట్ తో పాటు తదితరులు ఉన్నారు.

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలి

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి

చొప్పదండి,జూలై 26 జనం రిపోర్టర్ : రానున్న స్థానిక గ్రామపంచాయతీ, జెడ్పిటిసి,ఎంపీటీ సి ఎన్నికల్లో బిజెపి పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి మండలంలో బిజెపి సత్తా చాటాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఆర్న కొండ గ్రామంలోని ఉమామహేశ్వర ఫంక్షన్ హాల్లో శుక్రవారం చొప్పదండి మండలం బిజెపి అధ్యక్షులు మా వురం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన బిజెపి మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి బిజెపి పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీ నీ మరింత బలోపేతం చేసి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కొరకై, కార్యకర్తలు అందరూ ఐకమత్యంగా పని చేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గంటల రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్ పటేల్, గొల్ల సునంద గట్టయ్య, మాజీ సర్పంచ్ లు గుంట రవి, ఏలేటి లావణ్య తిరుపతి రెడ్డి, తొట్ల తిరుపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు మొగిలి మహేష్, ప్రధాన కార్యదర్శి గంగిడి వెంకటరమణ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీ పద రవి, గోపు మల్లారెడ్డి, తిరుపతి గౌడ్, నరసింహారెడ్డి, రాము, రవి పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో 200 రోజులు ఉపాధి కల్పించాలి..!!

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల మల్లేష్..!!

వికారాబాద్ జూలై 26 జనం రిపోర్టర్ : పరిగి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200రోజులు పని కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ పోల మల్లేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారులి .ఈ రోజు గురువారం ఎం వెంకటేష్ అధ్యక్షతన వికారాబాద్ జిల్లా(బి కే ఎం యు) వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐవైఎఫ్ అఖిలభారత యువజన సమాఖ్య జనరల్ బాడీ సమావేశం పరిగిలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎన్ బాల మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడానికి ప్రధాని మోదీ ప్రభుత్వం అనేక కుట్రలు పన్నుతున్నారు అని ఆయన విమర్శించారు. లిగ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో అనేక మార్పులు తీసుకువచ్చి పథకాన్ని ఎత్తి వేయాలని ప్రయత్నాలు చేయడానికి వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు అదిలాబాద్ లాంటి జిల్లా మొదలుకొని అనేక జిల్లాలలో పని ప్రదేశాలలో ఫోటోలు తీసి రెండుసార్లు అప్లోడ్ చేయడం లాంటి నిబంధనలు తీసుకువచ్చి వ్యవసాయ కూలీలు పనిచేస్తున్నప్పుడు వారికి సక్రమంగా సమయానికి వేతనాలు చెల్లించకపోవడం వల్ల వారికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారుతక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని ఉండడానికి పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమన్, పరిగి డివిజన్ కార్యదర్శి పేరు పీర్ మహ్మద్, మండల కార్యదర్శి వెంకటేష్, చీమల బిచ్చన్న, రామచంద్రయ్య, జంగయ్య, చంద్రయ్య, యాదయ్య, రాములు, అబ్దుల్లా, రవి నాయక్, నర్సింలు, సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు, సిబ్బందికి , మహిళలు, పిల్లల పై జరుగుతున్న లైంగిక నేరాలు,

- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం,భీమారం లో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమం....

-మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్. ఐ. హైమ....

జూలై 26 జనం రిపోర్టర్ : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం,భీమారం లో విద్యార్థులకు, సిబ్బందికి , మహిళలు, పిల్లల పై జరుగుతున్న లైంగిక నేరాలు, తీసుకోవలసిన జాగ్రత్తల పై మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్. ఐ. హైమా ఆదర్యమంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రామగుండం పోలీస్ కమిషనరేట్, పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళలు, పిల్లల రక్షణ, భద్రత, షీ టీమ్స్, భరోసా సెంటర్ పనిచేస్తున్నాయని తెలిపారు. ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, పోక్సో, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, టి సేఫ్ అప్,ఆత్మహత్యలు,డ్రగ్స్, బాల్య వివాహాలు, వరకట్నం చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలు, మహిళలను ఇబ్బందులకు గురి చేసేవారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత దగ్గరై సేవలు అందిస్తున్నామని ,ఏదైనా సమస్య ఉంటే "డయల్ 100" కాల్ చేయాలని, స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లైంగికంగా వేధించటం, వెంటపడటము ఇటువంటి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లైంగిక వేధిస్తే ఎవరైనా భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కొత్త వారిని గుడ్డిగా నమ్మవద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక దురాచారాల నిర్మూలన, కుటుంబ అనుబంధాలు, సైబర్ నేరాలపై, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ డయల్ 1930 పై, మహిళలు, బాలికలను ఎవరైనా వేధిస్తే రామగుండం షి టీమ్ నంబర్ 6303923700 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.మహిళల గురించి ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో షి టీమ్ సిబ్బంది మహిళా కానిస్టేబుల్ జ్యోతి, కానిస్టేబుల్ సతీష్ , కేజీబీవి భీమారం ఎస్.ఓ. ఫణిబాల, ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్, జూలై 26 జనం రిపోర్టర్ : రాష్ట్ర బడ్జెట్ లో బీసీ సంక్షేమానికి పెద్దపీట వేయడం హర్షించదగ్గ విషయమని కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.నగరంలోని గీత భవన్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో బీసీ సంక్షేమానికి 9200 కోట్లు కేటాయించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ,మంత్రివర్గానికి, తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటాలకి పాలాభిషేకం చేయడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,పులి ఆంజనేయులు గౌడ్,పురం రాజేశం కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సాంబిరెడ్డిని పరామర్శించిన వైసీపీ నేత అంబటి.



పొన్నూరు జూలై 26 జనం రిపోర్టర్ : పెదకూరపాడు నియోజవర్గానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,క్రోసూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఈదా సాంబి రెడ్డి ని ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచారు. ప్రస్తుతం సాంబిరెడ్డి గుంటూరు సాయి భాస్కర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ వైద్యశాలకు వెళ్లి సాంబిరెడ్డిని పరామర్శించారు. దాడికి గల కారణాలను అడిగి తెలుసుకొని వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం నింపారు. తెదేపా పాలనలో రోజు రోజు కు దౌర్జన్యాలు జరుగుతున్నాయని రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వం తిరిగి మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన అన్నారు. పలువురు వైసీపీ నాయకులు రామిరెడ్డిని పరామర్శించారు.

అక్షర హై స్కూల్ లో ఘనంగా బోనాల పండగ ఉత్సవాలు

రామడుగు, జూలై 26 జనం రిపోర్టర్ : శుక్రవారం రోజున అక్షర హై స్కూల్ గుండి క్యాంపస్ లో తెలంగాణ లో ప్రసిద్ధి చెందిన తెలంగాణ బోనాల పండగ ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు స్కూల్ నుండి గోపాల్ రావుపేట బస్టాండ్ కూడలి వరకు బోనాలతో ఊరేగించారు, బస్టాండ్ లో అమ్మ వారి పాటలకు నృత్యాలు చేశారు.పోతరాజుల వేషదారణలు వారి నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఇట్టి కార్యక్రమములో కరెస్పాండెంట్ ప్రిన్సిపాల్ మినుకుల మునీందర్. డైరెక్టర్ రాధ, ఉపాధ్యాయ బృందం ,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓసిపి త్రీ బ్లాస్టింగ్లు మరియు వర్షాల బీభత్సం వల్ల దళిత నిరుపేద మహిళా ఇంటి గోడ నేలమట్టం...

-శనిగరపు ఎల్లమ్మ కుటుంబాన్ని సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం ఆదుకోవాలి ....

-నిరుపేద కుటుంబానికి సింగరేణి క్వాటర్ లేదా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి....

-మద్దెల దినేష్...

రామగుండం జూలై 26 జనం రిపోర్టర్ : గోదావరిఖని లోని విట్టల్ నగర్ మీసేవ ముందుగా నిరుపేద దళిత కుటుంబం నివసిస్తున్న తరుణంలో శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు శనిగరపు ఎల్లమ్మ ఉంటున్న ఇల్లు ప్రధాన ద్వారం గోడ కూలిపోవడం బాధాకరమైన విషయం అని మద్దెల దినేష్ అవేదన వ్యక్తం చేశారు. అనంతరం దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్ నిరుపేద దళిత కుటుంబాన్ని పరామర్శిస్తూ, కూలిపోయిన ఇంటి గోడను పర్యవేక్షించి ఆయన మాట్లాడుతూ. ఆర్జి-2 పరిధిలోని ఓసిపి-3 బ్లాస్టింగ్ ల వల్ల అనేక రకాలుగా నిరుపేదలు వేసుకున్నటువంటి చిన్నాచితక ఇండ్లు, గుడిసెలు భారీ బీటలు పడుతుండడంతో ఒకవైపు పది రోజుల నుండి ఏకదాటిగా వర్ష బీభత్సవం సృష్టిస్తున్న తరుణంలో నేడు శనిగరపు ఎల్లమ్మ ఇల్లు గోడ నేలమట్టడం కావడంతో అదృష్టం కొద్ది ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, కావున నేడు కుటుంబ సభ్యులు తలదాచుకోనికి ఇల్లు ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు సింగరేణి ఆర్జీ-2 అధికారులకు, జిఎం లకు , డి జే ఎం ఎస్ వెంకన్న కు గతంలో వచ్చినప్పటికీ కూడా వారికి విన్నవించడం జరిగిందన్నారు, అయినప్పటికీ కూడా నిరుపేద కుటుంబానికి ఎలాంటి పునరావాసం కల్పించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సింగరేణి యాజమాన్యం స్పందించి తక్షణమే పునరావిసం కింద శనిగరపు ఎల్లమ్మ కుటుంబానికి సింగరేణి ద్వారా ఒక క్వాటర్ అలాట్ చేయాలని, లేదా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి శాసనసభ్యులు మక్కాన్సింగ్ దృష్టిలో ఉంచుకొని వారికి డబుల్ బెడ్ రూమ్ అయిన కేటాయించాలని దినేష్ పేర్కొన్నారు.అదేవిధంగా రెవెన్యూ అధికారులు తక్షణమే ఆ ఇంటిని పరవేక్షించి, వారికి ఆర్థికంగా కుటుంబాన్ని ఆదుకోవాలని మద్దెల దినేష్ అధికారులను కోరారు. అదేవిధంగా ఇంకోవైపు గద్దల లింగమూర్తి ఇల్లు కూడా పూర్తిగా నేలమట్టం కావడంతో నిరుపేద కుటుంబమైనటువంటి లింగమూర్తి ఇల్లు లేక అనేక రకాలుగా పిల్లలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి కూడా సింగరేణి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతున్నాం అని అన్నారు.

రామగుండం నగరంలో కుక్కల బెడద నివారించడానికి సహకరించాలి....

రామగుండం జూలై 26 జనం రిపోర్టర్ : రామగుండం నగరంలో కుక్కల బెడద నివారించడానికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. శ్రీకాంత్ కోరారు. శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో యనిమల్ బర్త్ కంట్రోల్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ. పెంపుడు కుక్కల యజమానులు తమ కుక్కలకు తప్పనిసరిగా యాంటీ రాబీస్ వాక్సిన్ వేయించాలని కోరారు. ఈ మేరకు నగర పాలక సంస్థ ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వీధి కుక్కలకు నగర పాలక సంస్థ ద్వారా వాక్సిన్ వేయించి, వాటి సంఖ్య పెరగకుండా స్టెరిలైజేషన్ కూడా చేయించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు యానిమల్ బర్త్ కంట్రోల్ ప్రోగ్రామ్ లో భాగంగా గతంలో మల్కాపూర్ లో ఏర్పాటు చేసిన వీధి కుక్కల శస్త్ర చికిత్స కేంద్రాన్ని పునరుద్ధరిస్తున్నట్లు ఆయన తెలిపారు. కుక్క కాటు నుంచి రక్షణకై చిన్న పిల్లలను ఒంటరిగా బయట వదలకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కోరారు. అలాగే నగరంలో రోడ్లపై తిరుగుతూ ప్రమాదాలకు కారణమవుతున్న పశువులను గోశాలలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గోదావరి ఖని ప్రధాన చౌరస్తా , తిలక్ నగర్ చౌరస్తాలలో రోడ్లపై తిరుగుతున్న పశువుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని ఆయన తెలిపారు. యాజమనులు వారం రోజుల్లోగా తమ పశువులను తోలుకు వెళ్ళడానికి గడువు ఇస్తున్నట్లు తెలిపారు. ఆ తరువాత రోడ్లపై ఉన్న పశువులను గోశాలకు తరలించి, యజమానులకు జరిమానా విధించడంతో పాటు చట్ట పరంగా వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , డిస్ట్రిక్ట్ వెటర్నరీ అండ్ యానిమాల్ హస్బెండరీ ఆఫీసర్ రామస్వామి , నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం ,సునీల్ , హెల్త్ అసిస్టెంట్ లు కిరణ్ , సునీల్ రాథోడ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ హండ్స్ టు సర్వీస్ ఫౌండేషన్ ప్రతినిధులు అరవింద్ స్వామి , సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టాలి...

-100% గర్భిణీ స్త్రీల ఏఎన్సీ రిజిస్ట్రేషన్ చేయాలి...

-ఆసుపత్రిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి....

-ఎంసిహెచ్ వైద్య సేవల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....

రామగుండం జూలై 26 జనం రిపోర్టర్ : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం నిర్వహణ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య, తదితర అంశాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి పట్టణంలో ఉన్న 100 పడకల మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని అన్నారు. పెద్దపల్లి మాతా శిశు ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రతినెల 200 ప్రసవాలు, మంథని మాతా శిశు ఆసుపత్రి ద్వారా 50 ప్రసవాలు, సుల్తానాబాద్ ఆసుపత్రి ద్వారా 50 ప్రసవాలు నిర్వహించడం లక్ష్యంగా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణీ స్త్రీలను గుర్తించి 100% ఏఎన్సీ రిజిస్ట్రేషన్ చేయాలని, గర్భిణీ స్త్రీలకు అవసరమైన టీకాలు సకాలంలో అందించాలని అన్నారు. గర్భిణి మహిళల్లో పౌష్టికాహార లోపంతో బాధపడకుండా చూడాలని, బిడ్డ ఎదుగుదలను రెగ్యులర్ చెకప్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిబంధనల ప్రకారం శానిటేషన్ సిబ్బందిని షిఫ్టుల్లో నియమించాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రసవం జరిగే గర్భిణీ స్త్రీలను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు మ్యాపింగ్ చేయాలని, క్లిష్టమైన కేసులను పెద్దపల్లి మాతా శిశువు సంరక్షణ కేంద్రానికి, గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలని , గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. జిల్లాలో మరింత మంది మత్తు డాక్టర్, రేడియాలజిస్టు, గైనకాలజిస్ట్ లు అవసరమైతే తాత్కాలిక ప్రాతిపదికన నియమించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధిక

ఢిల్లీలో జగన్‌కు దారుణ అవమానం..

ఢిల్లీ: ఢిల్లీలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దారుణ అవమానం జరిగింది. ఏపీలో హింస చెలరేగుతుందంటూ ఢిల్లీలో.. జగన్ మొక్కుబడి ధర్నా చేసి మమ అనిపించారు. ఆ తరువాత ప్రధాని మోదీ సహా ఇతర కేంద్ర మంత్రులను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరారు. కానీ ఒక్కరు కూడా ఇవ్వలేదు. అంతా నిరాకరించారు. దీంతో చేసేదేమీ లేక.. ఎవరినీ కలవకుండా జగన్ విజయవాడ బాట పట్టారు. పోనీ దీక్షలో ఏమైనా సాధించారా? అంటే అది కూడా లేదు. కనీసం జాతీయ పార్టీ నేతల మద్దతును కూడా కూడగట్టలేకపోయారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అపాయింట్‌మెంట్ కోసం యత్నించి నిరాశ చెందారు. అంతకు ముందు జగన్ మాట్లాడుతూ.. మోదీ సహా అందరి అపాయింట్‌మెంట్‌లు అడిగామని.. రెండు రోజులు ఢిల్లీ లోనే ఉండి కలుస్తానని జగన్ చెప్పారు. రెండు రోజులు వేచి చూసినా కూడా ఏ ఒక్కరి అపాయింట్‌మెంట్ దొరక్క పోవడంతో జగన్ నిరాశతో వెనుదిరిగారు. వాస్తవానికి ఐదేళ్ల పాటు ఏపీలో జగన్ అరాచక పాలన కొనసాగించారు. ఇప్పుడు కనీసం ఆరు వారాలు తిరగకముందే 'ఏపీలో హింసాకాండ' అంటూ ఢిల్లీ వీధుల్లో ధర్నాకు దిగారు. ఆరు వారాలకే ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలట. నవ్విపోదురుగాక.. పైగా తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతీకార చర్యలను ప్రోత్సహించలేదని.. ఇప్పుడు దాడులు, దౌర్జన్యాలతో ఏపీలో భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఏపీలో లోకేశ్ రెడ్ బుక్ పాలన కొనసాగుతోందంటూ ఢిల్లీలో జగన్ నానా రచ్చ చేశారు. బీభత్సమైన జన సందోహం నడుమ ధర్నా చేయాలని వెళ్లారు. తీరా అక్కడి సీన్ చూస్తే తిప్పి కొడితే 200 మంది కూడా లేరు. ఇక ఆ 200 మందిలోనూ.. సగం మంది పోలీసులు, మీడియా ప్రతినిధులే కావడం గమనార్హం. అది చూసిన జగన్‌కు చిర్రెత్తుకొచ్చింది. నిర్వాహకులపై మండి పడ్డారు. పైగా అక్కడి సీన్ చూసి వైసీపీ నేతలు, ప్రజా ప్రతినిధులే అవాక్కయ్యారట. ఇక అంతటితో జగన్‌కు తలనొప్పి తగ్గిందా? అంటే ఆ తర్వాత కూడా కొనసాగింది. ఆయన మీడియాతో మాట్లాడుతుండగా... మైకు సరిగా పనిచేయలేదు. దీంతో ఆయనకు కోపం బీభత్సంగా వచ్చి ఉంటుంది. ఇక ఆ తర్వాత... మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యవహరించిన తీరు సైతం పార్టీ నేతలకు మింగుడు పడలేదు. 'ఎవరూ స్టేజీ మీదికి రావొద్దు' అని అంబటి చెప్పడంతో కీలక నాయకులూ కొంత అసహనంతో దూరంగా వెళ్లిపోయారు. ఇక జగన్ కలుగజేసుకుని పరిస్థితిని సరి చేశారు. వేదికపై వసతులు, ఏర్పాట్ల తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమమంతా సమన్వయం లేకుండా సాగిందంటూ పార్టీ నేతలు సైతం పెదవి విరిచిన పరిస్థితి.

బిఎస్‌నలు భారీ ఢీల్.. కు భారీ దెబ్బ.. ఇక తక్కువ ధరకే రీఛార్జ్..

టెలికం రంగంపై ఇప్పుడు విపరీతమైన చర్చ సాగుతోంది. ఒకప్పుడు అతి తక్కువ ధరకే అత్యధిక స్పీడ్ డేటా అందించిన మొబైల్ సంస్థలు జూలై 3 నుంచి రీఛార్జ్ ధరలు పెంచేశాయి. 28 రోజుల పాటు రీఛార్జ్ ను రూ.299 చెల్లిస్తే రోజకు 1 జీబీ డేటాను అందించి అపరిమిత కాల్స్ అందిస్తున్నాయి. ఇది అందకుముందు రూ.239 మాత్రమే ఉండేది. ఎయిర్ టెల్ కోసం రూ. 209 చెల్లిస్తే 28 రోజుల పాటు ప్రతి రోజూ 1 జీబీ డేటాతో పాటు అపరిమిత కాల్స్ ఇచ్చేవారు. కానీ ఇప్పుడీ ప్లాన్ ను రూ. 249కి పెంచారు. మొత్తంగా రీఛార్జ్ ధరలు 12 నుంచి 25 శాతం పెంచినట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో చాలా మంది వినియోగదారులు ప్రత్యామ్నాయ సర్వీసుల కోసం ఎదురుచూశారు. ఇదే సమయంలో అపన్న హస్తంలా దొరికింది. దీంతో వెంటనే జియో, ఎయిర్ టెల్ సబ్ స్క్రైబర్లు కు మారిపోతున్నారు. ఇటీవల తేలిన లెక్క ప్రకారం కొత్తగా 3 లక్షలకు పైగా ను సబ్ స్క్రైబర్ అయ్యారు. మరో 25 లక్షలకు పైగా దరఖాస్తు చేసుకున్నారు. రాను రాను ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ప్రస్తుతం లో కొన్ని లోపాలు ఉన్నాయి. అంతేకాకుండా ఈ సబ్ స్క్రైబర్లు తాత్కాలికమేనని, కొన్ని రోజుల తరువాత తిరిగి పాత సర్వీసుకు వస్తారని అంటున్నారు. అయితే ఉండే సమస్య ఏవి? ఆ తరువాత ఈ కంపెనీ ఏ నిర్ణయం తీసుకోబోతుంది? ఒకప్పుడు ఎయిర్ టెస్ సిమ్ ల కోసం క్యూ కట్టేవారు.. ఆ తరువాత జియో సిమ్ ల ఎగబడ్డారు. ఇప్పుడు కు పోర్ట్ పెట్టుకుంటున్నారు. ఇలా మారిన వారిలో జియో, ఎయిర్ టెల్ నుంచే ఎక్కువగా ఉన్నారు. రీచార్జ్ ధలు పెంచడంతో బీఎస్ ఎన్ ఎల్ కోరుకుంటున్నారు. ప్రస్తుతం లో నెల పాటు 1 జీబీ డేటాతో కేవలం రూ.108 మాత్రమే చార్జ్ చేస్తుంది. ఇది మిగతా వాటితో పోల్చుకుంటే చాలా తక్కువ. అయితే లో ప్రస్తుతం 3 జీ సేవలు మాత్రమే ఉన్నాయి. దీంతో నెట్ స్లో అవుతుంది. ఇప్పటి వరకు 5 జీ వాడిన వారు 3 జీ స్పీడుతో సమస్యలు ఎదుర్కొంటారు. ఈ నేపథ్యంలో కొందరు లో ఉండే సమస్యల గురించి ప్రస్తావించారు. దీంతో కంపెనీ 4జీ, 5 జీ కోసం తేజస్ నెట్ వర్క్ ఐటీఐ లిమిటెడ్ కంపెనీతో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం విలువ రూ.19 వేల కోట్లు. ఇందులో రూ.15 వేల కోట్లో షేర్ తేజజ్ నెట్ వర్క్ ది . అంతేకాకుండా ఈ తేజస్ నెట్ వర్క్ ఎవదితో కాదు. పరోక్షంగా రతన్ టాటా కంపెనీది. ఇందులో భాగంగా టాటా కంపెనీ 4జీ, 5జీ తీసుకు రావడానికి ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించింది. దీంతో నుంచి 4జీ, 5జీ సేవలు అందుబాటులోకి వస్తే జియో, ఎయిర్ టెల్ నుంచి భారీగా మారిపోయే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే అనగానే చాలా మంది ఉండే అభిప్రాయం నెట్ వర్క్ సమస్య ఉంటుందని. కానీ ఇప్పుడు కొత్తగా నెట్ వర్క్ టవర్లు వేసేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో మారుమూల గ్రామాల్లోకి సైతం కొత్తగా టవర్లు ఏర్పడితే నుంచి తక్కువ ధరకే 4జీ, 5జీ డేటాను పొందే అవకాశం ఉంటుంది.

అసెంబ్లీలో నిర్వాసితుల సమస్యల పై గళం విప్పిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

పోలవరం **జూలై 26 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పోలవరం నిర్వాసితుల సమస్యల మీద మొట్టమొదటిసారి అసెంబ్లీలో గలం విప్పారు వారి సమస్యల పరిష్కరించాలని కోరారు వరదలకు గురైన కుక్కునూరు వేలేరుపాడు మండలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలన అసెంబ్లీలో స్పీకర్ కి విన్నవించడం జరిగింది అలాగే పోలవరం మండలాల్లో అధిక నష్టం జరిగింది తెలంగాణ ఆంధ్రకు సంబంధించి పెద వాగు ప్రాజెక్ట్ ఇది రెండు రాష్ట్రాలు సంబంధించింది దీనివల్ల ఇటీవల వచ్చినటువంటి వరదల వల్ల పీలేరుపాడు మండలాల్లో సుమారు 7 పంచాయితీలు, 12 గ్రామాలుపూర్తిగా పూర్తిగా ధ్వంసం అయ్యాయని అని ఆయన అన్నారు అలాగే మూడువేల కుటుంబాలు వరదల వలన రోడ్లు ఇల్లు వ్యవసాయ భూములుపూర్తిగా ధ్వంసమైనవి అని వివరణ ఇచ్చారు ప్రభుత్వం ద్వారా వెంటనే వారిని సురక్షమైన గ్రామాలకు తరలించాలని ఆయన అన్నారు అలాగే ప్రభుత్వం తరఫున తగిన జాగ్రత్తలు తీసుకొని వాళ్లకి భోజన సదుపాయం మంచినీళ్లు వైద్య సదుపాయం బరకాలు నిత్యవసర వస్తువులు ప్రభుత్వం తరఫున అందించామని ఆయన వివరణ ఇచ్చారు, నష్టపోయినటువంటి కుటుంబాలకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అసెంబ్లీ తరఫున కోరడం జరిగింది

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు నీ కలిసిన పోలవరం నియోజకవర్గ టిడిపి నాయకులు పద్దంవెంకటకృష్ణ

పోలవరం **జూలై 26 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దం వెంకటకృష్ణ మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ని కలసి పోలవరం కన్వీనర్ గా అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది... దానికి సానుకూలంగా స్పందించి మీ ప్రొఫైల్ ఆల్రెడీ పరిశీలించడం జరిగింది.... అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపినారు అలాగే మంత్రి పయ్యావుల కేశవని కలవడం జరిగింది

71,321 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకం

న్యూఢిల్లీ : నిరుద్యోగులకు శుభవార్త..పదో తరగతి, ఇంటర్మీడియట్, గ్రాడ్యుయేషన్, ఇంజినీరింగ్ తదితర చదువులు పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారి కోసం పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉద్యోగ నోటిఫికేషన్‌లను విడుదల చేశాయి.

ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్-2024 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలకు చెందిన గ్రూప్-బి, గ్రూప్-సి విభాగాల్లో 17,727 పోస్టులను భర్తీ చేస్తారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఈ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఏదైనా డిగ్రీ అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే టైర్-1, టైర్-2 పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులను ఎంపిక చేస్తారు. మరింత సమాచారం కోసం ని సందర్శించండి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ 2026 సంవత్సరానికి కామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ -14 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ బ్యాంకుల్లో మొత్తం 6128 క్లర్క్ పోస్టులు భర్తీ అయ్యాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కంప్యూటర్ పరిజ్ఞానంతోపాటు ఏదైనా డిగ్రీ కలిగి ఉండాలి. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 1 నుండి జూలై 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించండి. భారత తపాలా శాఖ గరిష్ట సంఖ్యలో ఉద్యోగ నోటిఫికేషన్‌లను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా దేశవ్యాప్తంగా మొత్తం 44,228 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్-1,355, తెలంగాణ-981 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు రాత పరీక్ష లేదు. 10వ తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా మాత్రమే అభ్యర్థులను ఎంపిక చేస్తారు. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించండి. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కేంద్ర మంత్రిత్వ శాఖలకు సంబంధించిన విభాగాల్లోని కార్యాలయాల్లో మల్టీ-టాస్కింగ్ స్టాఫ్ మరియు హవల్దార్ పోస్టుల భర్తీకి 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 8,326 పోస్టులను భర్తీ చేయనున్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు కూడా ఈ ఉద్యోగాలకు అర్హులు. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించండి.

రాష్ట్రాల్లో కరువుతీరా వర్షాలు కురుస్తున్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో కరువుతీరా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళఖాతంలో అయితే ఒకదాని తరువాత ఒక అల్పపీడనం ఏర్పడుతూనే ఉంది. దీంతో ఇప్పట్లో ముసురు ఆగదు.. వర్షాలు తగ్గవు అనేలా పరిస్థితి కనిపిస్తోంది.. తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చెబుతోంది. బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందనే హెచ్చరికలు జారీ చేసింది. ఏపీలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. శుక్రవారం మన్యం, అల్లూరి, ఏలూరు జిల్లాల్లోని అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కాగా.. నాలుగు రోజులుగా ముసురు ఏకధాటిగా పడుతుండటంతో రెండు రాష్ట్రాల్లోనూ వాగులు,



వంకలు పొంగి చెరువులు నిండాయి. బ్యారేజీల్లోకి వరద పోటెత్తుతోంది. భద్రాచలం దగ్గర గోదావరి వరద ప్రవాహం 48 అడుగులకు చేరింది. దీంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ వరద పోటు మరింత పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. దిగువ పోలవరానికి 11 లక్షల 31వేల క్యూసెక్కుల వరద వెళ్తోంది.

దేశవ్యాప్తంగా భారీ వర్షాలు

తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ముంబైలో అయితే కుంభవృష్టి కురుస్తోంది. భారీ వర్షాలకు ముంబై నగరం స్తంభించిపోయింది. వాతావరణ శాఖ ముంబై, పూనేకి ఇప్పటికే రెడ్ అలర్ట్ జారీ చేసింది. అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఇక దక్షిణ కర్నాటక, కోస్తా కర్నాటకకు భారీ వర్ష సూచన చేశారు. కేరళలోని కొట్టాయం జిల్లాలో కూడా భారీ వర్షాలు పడుతున్నాయి. చెన్నై సహా తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురవనున్నాయి. కొంకణ్-గోవా, గుజరాత్, ఒడిశాలో 12 సెంటీమీటర్లకు మించి అతి భారీ వర్షాలు పడే అవకాశం కనిపిస్తోంది. పంజాబ్, రాజస్తాన్, హర్యానా, మధ్యప్రదేశ్, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోనూ భారీ వర్షాలు పడుతున్నాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో బలమైన తుపాను ఉంటుందని అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.

కేసీఆర్, కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

హైదరాబాద్: కమీషన్లకు కక్కుర్తిపడి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిలిపేశారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80వేల కోట్లకు పెంచారు. కాగ్ లెక్కల ప్రకారం ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.1.47లక్షల కోట్లు కావాలి. కాళేశ్వరం ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువ. ప్రాజెక్టులోని అన్ని పంపులను పూర్తి స్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లే రూ.10వేల కోట్లు అవుతుంది. ప్రాజెక్టు పూర్తయి అన్ని మోటార్లు రన్ చేస్తే ఈ వ్యయం ఇంకా పెరిగే అవకాశముంది. ఈ ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో రుణాలు తీసుకున్నారు. ఏడాదికి కాళేశ్వరంపై రూ.15వేలకోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. దాదాపు రూ.94 వేల కోట్లు ఖర్చు చేస్తే కాళేశ్వరం కింద కేవలం 93 వేల ఎకరాలు మాత్రమే కొత్త ఆయకట్టు సాగులోకి వచ్చింది.

ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండ్రోజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం..

మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని భారాస ఆరోపిస్తోంది. మేడిగడ్డ మొదలుపెట్టినప్పుడు, కూలినప్పుడు కూడా భారాస ప్రభుత్వమే అధికారంలో ఉంది. మేడిగడ్డలో పిల్లర్లు 6 అడుగులు లోపలికి కుంగాయి. నాసిరకంగా నిర్మించడం వల్లే బ్యారేజీ కుగిందని

ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. ఎన్డీఎస్ఏ నివేదికపైనా భారాస ఆరోపణలు చేస్తోంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని కేంద్ర చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. అక్టోబరు 21న బ్యారేజీ కుగింది.. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబరులో. మేడిగడ్డ వద్ద ఎవరో బాంబులు పెట్టినట్టు ఎఫ్ఐఆర్ కూడా ఫైల్ చేశారు. బ్యారేజీ కుంగినా కేసీఆర్ నోరు మెదపలేదు. ఎన్డీఎస్ఏ సలహా, సూచనల మేరకే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ గేట్లు తెరిచాం. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండ్రోజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం. ఎల్లంపల్లి నుంచి పంపింగ్ మొదలుపెట్టి మిడ్ మానేరుకు నీటిని తరలిస్తాం.

కేసీఆర్, కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి..

మేడిగడ్డ బ్యారేజీలో పూర్తి సామర్థ్యంతో పంపింగ్ చేయాలని భారాస చెబుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే మేడిగడ్డ సమీపంలోని 44 గ్రామాలు కొట్టుకుపోతాయి. భద్రాచలం కూడా పూర్తిగా కొట్టుకుపోతుంది. మేడిగడ్డ కుంగినప్పుడు భారాస ప్రభుత్వమే నీళ్లను కిందకు వదిలింది. ఇప్పుడేమో మేడిగడ్డ నుంచి నీళ్లు పంపింగ్ చేయాలని కోరుతోంది. డీపీఆర్‌లోని అంశాలను గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. సెంట్రల్ డిజైన్ సంస్థ ప్రకారం నిర్మాణం జరగలేదు. ఒక వ్యక్తి ఆలోచనల ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. స్వతంత్ర భారత చరిత్రలో ఇంత ఘోర తప్పిదం ఎవరూ చేసి ఉండరు. ప్రజలకు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలి. ప్రాజెక్టుల పేరుతో భారాస నేతలు విహార యాత్ర చేస్తున్నారు" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

దమ్ముంటే అసెంబ్లీకి రా.. జగన్‌కు చంద్రబాబు సవాల్

అమరావతి: 'దమ్ముంటే అసెంబ్లీకి రా.. ప్రతి విషయంపై అసెంబ్లీలో చర్చ పెడదాం' అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారు. రాజకీయ కక్షసాధింపు తనకు ఇష్టం ఉండదని అయితే హత్యలు చేసి తప్పించుకుంటామంటే ఊరుకోమని చట్ట ప్రకారం శిక్షించి తీరుతామని సీఎం హెచ్చరించారు. 2019-24 మధ్య రాష్ట్రంలో భారీగా జరిగిన ఆర్థిక నిర్వహణ లోపాలపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని సభ ముందు సీఎం చంద్రబాబు ఉంచారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజల తలసరి ఆదాయం పెరగలేదు కానీ వైసీపీ నేతల ఆదాయం వందల వేల లక్షల రెట్లు పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే.. పాలన మారితే మళ్లీ పీకపై కత్తిపెడతానని పారిశ్రామిక వేత్తలను మాజీ సీఎం జగన్ బయపెడుతున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు.

రెడ్ బుక్ తెరవకముందే ఢిల్లీలో గగ్గోలు.. జగన్‌పై లోకేష్ ఎద్దేవా

ధైర్యం ఉంటే వారి పేర్లు ఇవ్వాలి

చివరకు అమర్‌రాజా హైదరాబాద్‌కు వెళ్లిపోయేలా చేశారని మండిపడ్డారు. లూలూ షాపింగ్ మాల్‌ను తాను ఎన్నో ఇబ్బందులు పడి తీసుకువస్తే గత పాలకులు వెళ్లిపోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో శ్వేతప్రతాలు పెడితే చర్చించడానికి ధైర్యం ఉంటే అసెంబ్లీకి రావాలని జగన్‌కు చంద్రబాబు సవాల్ విసిరారు. వినుకొండ ఘటనలో ఇద్దరు వైసీపీ నేతలేనని స్పష్టం చేశారు. ఈ

కేసులో మొత్తం 36మంది ఉన్నారని ఆరోపిస్తున్నారని ధైర్యం ఉంటే వారి పేర్లు ఇవ్వాలని అన్నారు. ఎవరైనా తప్పు చేస్తే తమ పార్టీ నేతలైనా శిక్షిస్తామని వార్నింగ్ ఇచ్చారు. హత్యలు చేసిన వారిని వదిలి పెట్టం వడ్డీతో సహ చెల్లిస్తామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

విశాఖ ఆస్తులను తాకట్టు పెట్టారు

"నేరస్తులను నేరస్తులుగానే చూస్తాం.. రాజకీయ ముసుగులో దాగనివ్వం. జగన్ మాట్లాడితే రూ.2 లక్షల 71 వేల కోట్లు బటన్ నొక్కానని అంటారు. మీరు రూ.9 లక్షల 74 వేల కోట్లు అప్పు ఏపీ కోసం తెచ్చానని చెప్పి ఏం చేశారో చెప్పాలి. మద్యపాన నిషేధమని ఎవ్వరు చెప్పారు నేను చెప్పానా మీరు చెప్పారు. మద్యంపై భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారు. విశాఖ రాజధాని అని చెప్పి అక్కడి ఆస్తులను కూడా తాకట్టు పెట్టారు. మదనపల్లిలో సబ్ కలెక్టర్ ఆఫీసులో 22 ఏ ఫైళ్లు తగలబెడితే అది అగ్ని ప్రమాదం అంటారా..? దాన్ని విచారణ చేయిస్తే తప్పా. మాజీ మంత్రి వివేకాది గుండెపోటు అంటే నమ్మాలా..? చివరకు మీరే చంపారు అంటే ఒప్పుకోవాలా..? తర్వాత ఆదినారాయణ రెడ్డి చంపేశారు అన్నారు. ముచ్చుమర్రిలో తప్పుచేసిన వారిని వదిలి పెట్టమని చూపించాం. రైతుల ఆదాయం తగ్గిపోయింది. దేశంలోనే ఎక్కువ అప్పు ఉన్న రైతులు రాష్ట్రంలో ఉన్నారు. త్వరగా ఆర్థిక వ్యవస్థను రివైవ్ చేస్తాం. ఎమ్మెల్యేలు ఒక రోడ్డు వేసుకోవాలంటే ఇవ్వలేని పరిస్థితి ఏపీలో ఉంది. నేను సీఎంగా ఉన్న నాలుగు టర్మ్‌లలో ఇలాంటి పరిస్థితి లేదు.. వైసీపీ పాలనలో వచ్చింది" అని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసెంబ్లీ వేదికగా వలంటీర్ వ్యవస్థపై మంత్రి డోలా కీలక ప్రకటన

అమరావతి : వైసీపీ హయాంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన వలంటీర్ వ్యవస్థపై కూటమి ప్రభుత్వంలో కొనసాగుతుందా..? లేదా..? అనేది మిలియన్ డాలర్ ప్రశ్నగా మిగిలిపోయింది. ఓ వైపు ఈ వ్యవస్థ ఉంటుందో.. లేదో అని వలంటీర్లు ఆందోళన చెందుతుంటే, మరోవైపు ఈ వ్యవస్థను కొనసాగించి తీరాలనే డిమాండ్ ప్రజా సంఘాలు, ప్రజలు, ఆఖరికి వైసీపీ నుంచి కూడా గట్టిగానే పట్టుబడుతోంది. ఈ పరిస్థితుల్లో ఇలా నెలకొన్న ఎన్నో ప్రశ్నలకు, ఇన్నాళ్లు నెలకొన్న సందిగ్ధతకు కూటమి ప్రభుత్వం తెరదించింది. అసెంబ్లీ వేదికగా వలంటీర్ వ్యవస్థపై సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి స్పందిస్తూ ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో శాసన మండలిలో మాట్లాడిన మంత్రి డోలా.. ఏపీలో వలంటీర్ వ్యవస్థ కొనసాగుతుందని తేల్చి చెప్పేశారు. అలాగే.. గౌరవ వేతనంపై కూడా ప్రతిపాదనలు వస్తున్నాయన్న విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే పూర్తి స్థాయిలో విధివిధానాల రూపకల్పన చేస్తామని డోలా ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. వాస్తవానికి వలంటీర్ వ్యవస్థ

గురించి ప్రస్తావన వచ్చిన ప్రతిసారీ సోషల్ మీడియా వేదికగా, మీడియా ముందుకు వచ్చి మంత్రి సమాధానం ఇస్తూనే వస్తున్నారు. అయినప్పటికీ ఇవాళ శాసనమండలిలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ డోలా ఫుల్ క్లారిటీ ఇచ్చారు. దీంతో 2 లక్షల మంది వలంటీర్లలో నెలకొన్న ఆందోళనకు ఫుల్ స్టాప్ పడినట్లయ్యింది. మంత్రి మాటలు చూస్తుంటే.. త్వరలోని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వలంటీర్లకు శుభవార్త వస్తుందని స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. సో.. వలంటీర్లు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకోవచ్చన్న మాట.

తొలగించే ప్రసక్తే లేదు..!

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వలంటీర్ వ్యవస్థపై ఒకరిద్దరు నేతలు ఏదేదో మాట్లాడేసే సరికి.. అసలు ఏం జరుగుతోంది..? ఈ వ్యవస్థ ఉంటుందా..? లేదా..? పూర్తిగా తొలగించేస్తారా..? అని రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరిగిన పరిస్థితి. ఎన్నికల ముందు ఎన్డీఏ కూటమి మాత్రం.. ఎట్టి పరిస్థితుల్లోనూ వలంటీర్ వ్యవస్థను తొలగించే ప్రసక్తే లేదని చెప్పిన విషయాన్ని వలంటీర్లు, సామాన్య ప్రజలు సైతం పదే పదే గుర్తు చేశారు. అంతేకాదు.. ఉగాది పర్వదినాన స్వయంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వలంటీర్లకు గౌరవ వేతనంగా 10 వేల రూపాయిలు ఇస్తామన్న విషయాన్ని క

రుణమాఫీ దేవుడెరుగు.. వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పంటల రుణమాఫీపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రుణమాఫీ దేవుడెరుగు.. వడ్డీ చెల్లించేందుకు రైతులు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామన్న మాట తప్పి, 7 నెలల తర్వాత ఆ ప్రక్రియను ప్రారంభించడం వల్ల రైతులకు కొత్త మస్యలు ఎదురవుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. ముందుగా ఏడు నెలల వడ్డీ చెల్లించాకే, రుణ మాఫీ చేస్తామని బ్యాంకర్లు వేదిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ దేవుడెరుగు, వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని బాధపడుతున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణం స్పందించి, డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తామే భరిస్తామనీ, రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలానికి చెందిన ఒక రైతు క్రాప్ లోన్‌ను రూ.9000 మిత్తి కట్టించుకున్నాకే క్లోజ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి చెందిన రైతులకూ ఇదే పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాకు రైతులు పంపిన విజ్ఞప్తులను మీ పరిశీలనకు పంపుతున్నాను. పరిష్కరించాలని కోరుతున్నానని ప్రభుత్వానికి హరీశ్‌రావు విన్నవించారు.

కాళేశ్వరం బీఆర్ఎస్‌కు పిక్నిక్ స్పాట్‌లా మారింది: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: కమీషన్ల కక్కుర్తి, నాసిరకం నిర్మాణం వల్లే మేడిగడ్డ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తోందని.. కాళేశ్వరంపై తెలంగాణ సమాజం నిజాలు తెలుసుకోవాలన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ జలసౌధలో కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బీఆర్ఎస్ గ్లోబల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. "మొదలుపెట్టినప్పుడు కేసీఆర్ సీఎం.. కుంగిపోయినప్పుడూ ఆయనే సీఎం.. మేడిగడ్డ బ్యారేజ్‌కు ప్రమాదం జరిగితే.. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతుంది. కమీషన్ల కుక్కర్తి తప్ప ఇది మరొకటి కాదు. పాలమూరు-రంగారెడ్డిపై 31 వేల కోట్లు ఖర్చుపెట్టి.. ఒక్క ఎకరానికి నీరు అందించలేదు. కేసీఆర్ అండ్ కంపెనీ కక్కుర్తి వల్లే ఈ దుస్థితి" అంటూ ఉత్తమ్ ఎండగట్టారు. "బీఆర్ఎస్ నేతలు అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారు. ఇరిగేషన్ వ్యవస్థను కేసీఆర్ టీమ్ శాశ్వతంగా దెబ్బకొట్టారు. ప్రాజెక్టు నాసిరకం అని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ తేల్చి చెప్పింది. గత ప్రభుత్వం తప్పిదాల వల్లే మేడిగడ్డ కుంగిపోయిందని కమిటీ స్పష్టం చేసింది. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు కట్టొద్దని కమిటీ చెప్పింది. కాళేశ్వరం బీఆర్ఎస్ నేతలకు పిక్నిక్ స్పాట్‌లా మారింది." అని మంత్రి ఉత్తమ్ ఎద్దేవా చేశారు. "35 వేల ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను రిడిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి బీఆర్ఎస్ 94వేల కోట్లు ఖర్చు చేసింది. 90 వేలకు పైగా ఖర్చు చేసినా కాళేశ్వరం పూర్తి కాలేదు.. పూర్తి కావాలంటే 1లక్ష 40 వేల కోట్లకు ఖర్చు అవుతుంది. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు మైంటనేన్స్ కోసం ప్రతి ఏటా 15వేల కోట్లు ఖర్చు అవుతుంది. ప్రాజెక్టు పూర్తి అయితే అన్ని ఖర్చులు కలిపి ప్రతీ ఏటా 25 వేల కోట్లు అవుతుంది. కేసీఆర్ ప్రభుత్వం ఇరిగేషన్ సెక్టార్‌ను సర్వనాశనం చేసింది." అని ఉత్తమ్ మండిపడ్డారు. కాళేశ్వరం సర్వనాశనం చేసి మళ్లీ ఇప్పుడు బీఆర్ఎస్ దొంగ నాటకాలు ఆడుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకు ముందుకు వెళ్తాం. బ్యారేజీలో నీళు వదలాలి చెప్పింది కాబట్టే మేము గేట్లు ఎత్తి పెట్టాం. మేడిగడ్డ వద్ద నీళ్లు స్టోరేజ్ చేస్తే గోదావరి పరివాక ప్రాంతాలు మునుగుతాయి. కేటీఆర్ కంటే ఎన్‌డీఎస్ఏకు తెలివి ఎక్కువ ఉంది అనుకుంటున్నాం. మీరే నాశనం చేసి.. మళ్లీ మీరే పంప్‌లను ఆన్ చేస్తా అనడం విడ్డూరం. ఎల్లంపల్లి వద్ద రెండు మూడు రోజుల్లో పంపింగ్ మొదలు పెడతాం. అన్నారం 11 మీటర్ల వద్ద పంపింగ్ స్టార్ట్ చేద్దాం అనుకున్నాం. అన్నారం బ్యారేజి వద్ద 5 మీటర్లకే బుంగలు పడింది." అని ఉత్తమ్ చెప్పారు.

భారీ లాభాల్లో సూచీలు.. మదుపర్ల సంపద 7 లక్షల కోట్లు జంప్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బడ్జెట్ షాక్ నుంచి తేరుకున్నాయి. ఐదు రోజుల వరుస నష్టాల అనంతరం దలాల్ స్ట్రీట్‌లో మళ్లీ కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. ఐటీ స్టాక్స్ సూచీలను ముందుకు నడిపించాయి. ముఖ్యంగా కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల వ్యూహం, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి స్టాక్స్ రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 24,800 ఎగువన ముగిసింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6.92 లక్షల కోట్లు పెరిగి రూ.456.74 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 80,158.50 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,039.80) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కొనుగోళ్ల ఉత్సాహంతో ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,427.18 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1292.92 పాయింట్ల లాభంతో 81,332 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 428.85 పాయింట్ల లాభంతో 24,834.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.64గా ఉంది. సెన్సెక్స్‌లో నెస్లే ఇండియా మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 81.95 డాలర్లు, ఔన్సు బంగారం ధర 2,372 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా ఆర్థికవ్యవస్థ రెండో త్రైమాసికంలో అంచనాలను మించి రాణించడం ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్ల ఉత్సాహానికి కారణమైంది. సాధారణంగా ఐటీ కంపెనీలకు మెజారిటీ ఆదాయం అమెరికా నుంచే వస్తుండటం ఇందుకు నేపథ్యం. కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు మరో కారణమని అనలిస్టులు చెబుతున్నమాట. ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టీసీఎస్ షేర్లు కలిపి సెన్సెక్స్ 500 పాయింట్ల మేర పరుగులు తీయడానికి కారణమయ్యాయి.

'మేం ఉండగా ఆమె పిల్లలు లేనివారు ఎలా అవుతారు?':

వాషింగ్టన్: పిల్లలు లేనివారంటూ అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ను ఉద్దేశించి అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి జేడీ వాన్స్ గతంలో చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. దాంతో హారిస్‌కు అన్నివర్గాల నుంచి మద్దతు దక్కుతోంది. దీనిపై తన సవతి కుమార్తె ఎల్లా ఎంహాఫ్‌స్పందించిన తీరు ఆకట్టుకుంటోంది. 2021లో జేడీ వాన్స్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "పిల్లలు లేని స్త్రీల దైనందిన జీవితం దయనీయంగా ఉంది. వారు దేశాన్ని కూడా అలాగే దయనీయంగా మార్చాలని అనుకుంటారు. ఇది వాస్తవం. కమలా హారిస్‌నే చూడండి. డెమోక్రాట్ల భవిష్యత్తును పిల్లలు లేని వ్యక్తులు నియంత్రిస్తున్నారు. దేశానికి సంబంధించి ప్రత్యక్ష వాటా లేని ఇలాంటి వ్యక్తుల చేతిలో అధికారాన్ని పెట్టడంలో అర్థం లేదు" అని వాన్స్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కమలాహారిస్ భర్త పేరు డగ్లస్ ఎంహాఫ్. డగ్లస్, కెర్‌స్టిన్‌కు జన్మించిన పిల్లలే కోలె, ఎల్లా. వారికి కమలతో అనుబంధం ఉంది. దానిని ఉద్దేశించి ఎల్లా స్పందించారు. "కోలె, నేను ఉండగా మీరు పిల్లలు లేనివారు ఎలా అవుతారు..? నా ముగ్గురు పేరెంట్స్‌ను నేను ప్రేమిస్తున్నాను" అని ఇన్‌స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చారు. ఎల్లా తల్లి కెర్‌స్టిన్ కూడా వాన్స్ వ్యాఖ్యలను ఖండించిన సంగతి తెలిసిందే. "గత పదేళ్లుగా నా పిల్లలు టీనేజ్ వయసులో ఉన్నప్పటినుంచి మాతో పాటు కమల కూడా వారి బాధ్యతలు చూస్తున్నారు. వారిని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటున్నారు. ఈ కుటుంబంలో ఆమె కూడా ఉన్నందుకు సంతోషంగా ఉంది" అని వాన్స్‌కు కౌంటర్ ఇచ్చారు. ఉంటే.. కమలాహారిస్‌పై ఎట్టిపరిస్థితుల్లోనూ నోరు జారొద్దని తమ సభ్యులకు రిపబ్లికన్ పార్టీ సూచించింది. ఆమెపై జాత్యహంకార, లింగ వివక్ష వ్యాఖ్యలు చేస్తే చిక్కుల్లో పడతామని తెలిపింది. అధ్యక్షుడు బైడెన్ పాలసీల్లో ఆమె వైఫల్యాలను మాత్రమే ప్రశ్నించాలని సూచించింది. వివాదాస్పద అంశాల జోలికి వెళ్లొద్దని హితవు పలికింది.

ప్రధాని అధ్యక్షతన 'నీతి ఆయోగ్' సమావేశం..

న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 'నీతి ఆయోగ్' 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం శనివారంనాడు జరుగనుంది. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఈ సమావేశం జరుగుతుందని శుక్రవారంనాడు ఒక అధికార ప్రకటన వెలువడింది. "వికసిత్ భారత్ఏ2047" అనే థీమ్‌తో, అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను రూపొందించడంపై ఈ సమావేశం దృష్టి సారించనుంది. వికసిత్ భారత్ ఏ2047 విజన్ డాక్యుమెంట్ కోసం అప్రోచ్ పేపర్‌పై సమావేశం చర్చిస్తుందని ఆ ప్రకటన తెలిపింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య పరస్పర సహకారాన్ని వేగవంతం చేయడం, గ్రామీణ-పట్టణ జనాభా జీవన ప్రమాణాలను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీతి ఆయోగ్ సమావేశంలో చర్చించనున్నారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ జీడీపీతో భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవాలనే లక్ష్యాన్ని భారతదేశం నిర్దేశించుకుంది. 2047 నాటికి ఈ లక్ష్యం సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొలాబొరేటివ్ అప్రోచ్ ఉండేలా నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం చర్చించి, ఈ విజన్ సాకారానికి రోడ్ మ్యాప్‌ను రూపొందించనుంది. 2023 డిసెంబర్ 27-29 మధ్య జరిగిన 3వ చీఫ్ సెక్రటరీల జాతీయ సదస్సులో చేసిన సిఫారసులపై కూడా నీతి ఆయోగ్ సమావేశంలో చర్చించనున్నారు. నాటి సదస్సులో చర్చకు వచ్చిన సైబర్ సెక్యూరిటీ, ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ అండ్ బ్లాక్స్ ప్రోగ్రామ్, రోల్ ఆఫ్ స్టేట్, ఎఐ ఇన్ గవర్నెన్స్ అంశాలపై కూడా స్పెషల్ సెషన్స్ నిర్వహించనున్నారు.

కాంగ్రెస్ ఎందుకు రాలేదు..

అమరావతి, జులై 27: రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రం పురోగతిలో వెళ్తుందా? వెనక్కి వెళ్తుందా? అని ప్రశ్నించారు. దీనిని ప్రజలంతా ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు పూర్తయి 50 రోజులు అయ్యిందని.. కొత్త ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి హత్యలు, దాడులు జరుగుతున్నాయన్నారు. ఇంత జరుగుతున్నా.. పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం అణచివేత ధోరణితో వ్యవహరిస్తోందన్నారు.

బడ్జెట్ ప్రవేశపెట్టలేని స్థితిలో ప్రభుత్వం..

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కావొస్తున్నా.. రెగ్యూలర్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టలేకపోతున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రెగ్యులర్ బడ్జెట్‌లో చూపాలని జగన్ డిమాండ్ చేశారు. రెగ్యులర్ బడ్జెట్‌లో కేటాయింపులు చూపక పోతే ప్రజలు రోడ్లపైకి వస్తారని, అందుకే చంద్రబాబు బడ్జెట్ కూడా పెట్టలేక పోతున్నారని అన్నారు. ప్రజలెవరూ రోడ్లపైకి రాకూడదనే ఉద్దేశ్యంతోనే.. ఏకంగా హత్యలు, దాడులతో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని జగన్ ఆరోపించారు. చంద్రబాబు ఎప్పటిలాగే.. వంచన, గోబెల్స్ ప్రచారాన్ని ఫాలో అవుతున్నారని జగన్ విమర్శించారు. సొంత మామ ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచినప్పుడు ఇదే రీతిలో ప్రచారం చేశారన్నారు. బీజేపీతో వెళ్లాలి అనుకున్నప్పుడు, వద్దనుకున్నప్పుడు కూడా ఇదే విధంగా ప్రచారం చేశారని ఆరోపించారు. రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసం అయింది అని చెప్పుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. గవర్నర్ ప్రసంగంలో కూడా అబద్ధాలే చెప్పారని విమర్శించారు. రాష్ట్రంలో రూ. 14 లక్షల కోట్లు అప్పు ఉన్నట్లు ప్రచారం చేశారని.. ఆ అప్పును చూపించడానికి పడరాని పాట్లు పడుతున్నారని చంద్రబాబుపై జగన్ విమర్శల వర్షం కురిపించారు. చివరకు గవర్నర్ ప్రసంగంలో పది లక్షల కోట్లు అప్పు ఉన్నట్లు ప్రకటించారన్నారు. చంద్రబాబు గవర్నర్‌తోనూ అబద్ధాలు చెప్పించారని విమర్శించారు. రాష్ట్రం అప్పులు వాస్తవంగా గత జూన్ వరకు మొత్తం రూ. 7.8 లక్షల కోట్లు ఉందని జగన్ క్లారిటీ ఇచ్చారు. 14 లక్షల కోట్లు అని సీఎం చంద్రబాబు, 10 లక్షల కోట్లు అని గవర్నర్ చెప్పడం దేనికి సంకేతం అని ప్రశ్నించారాయన. అప్పులు చేయడానికి ఎఫ్ఆర్ఎంబీ అవకాశం ఇచ్చిన దానికన్నా తక్కువ అప్పులు చేశామన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను తప్పించుకోవడానికి పద్ధతి ప్రకారం ఇలా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తల్లికి వందనం అని పేరు పెట్టి.. తల్లులందరికీ శరగోపం పెడుతున్నారని మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. జగన్ వుండి వుంటే ఈపాటికి రైతు భరోసా డబ్బు వచ్చేదని ప్రజలు భావిస్తున్నారన్నారు. రైతులు ఇరవై వేలు ఎపుడు ఇస్తారా? అని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.

జగన్ కామెంట్స్ యథావిధిగా..

'జగనే వుండి వుంటే ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులు వచ్చేవి అని విద్యార్థులు, తల్లులు అనుకుంటున్నారు. జగనే వుండి వుంటే వసతి దీవెన క్రమం తప్పకుండా వచ్చేవి అని విద్యార్థులు అనుకుంటున్నారు. వసతి, విద్యా దీవెన కింద రూ. 18,000 కోట్లు ఇచ్చాం. జగనే వుండి వుంటే పొదుపు సంఘాలకు డబ్బులు వచ్చేవి అనుకుంటున్నారు. రాష్ట్రంలో 1.80 కోట్ల మందికి రూ. 1,500 ఎపుడు ఇస్తారు? అని అడుగుతున్నారు. నా 3,000 నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తావని నిరుద్యోగులు అడుగుతున్నారు. మత్స్యకార భరోసా ఇవ్వడం లేదు. ఇవన్నీ ప్రజలు అడగడడానికి, రోడ్ ఎక్కడానికి ప్రజలు సిద్ధం అవుతారనే భయంతోనే వైట్ పేపర్లు అని డ్రామా స్టార్ట్ చేశారు.' అని జగన్ విమర్శించారు. 'కాఫర్ డ్యామ్ పూర్తి చేయకుండానే మెయిన్ డ్యామ్ పనులను చంద్రబాబు మొదలు పెట్టారు. పోలవరం నిర్మాణం బాధ్యతలు తీసుకోవడం చంద్రబాబు చేసిన తప్పు. మీరు చేసిన తప్పులు కప్పి పుచ్చుకోవడానికి వేరే వారిపై నిందలు. ఇసుక విషయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో టెండర్లకి వెళ్ళాము. అత్యంత ట్రాన్స్‌పరెంట్‌గా టెండర్లు నిర్వహించాము. దీని వల్ల ప్రతి ఏటా రాష్ట్రానికి రూ. 765 కోట్లు ఆదాయం వచ్చింది. ఐదేళ్లలో రూ. 3,825 కోట్లు ఆదాయం వచ్చింది. ఈ డబ్బంతా చంద్రబాబు హయాంలో ఎక్కడకి వెళ్ళాయి? ఉచిత ఇసుక అంటున్న చంద్రబాబు.. వైఎస్ఆర్‌సీపీ హయంలో కంటే ఎక్కువ రేటుకు ఇసుక అమ్ముతున్నారు. చంద్రబాబు, లోకేష్ ఎన్నికల ముందు ఇసుక కొండలు, గుట్టలు అంటూ ఫోటోలు దిగారు. ఇప్పుడు ఆ ఇసుక కొండలు, గుట్టలు ఏమయ్యాయి. ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు ఇసుక అమ్మారు. వారిపై చర్యలు తీసుకుంటారా? వైఎస్ఆర్‌సీపీ హయాంలోనే ఇసుక తక్కువ ధరలు వున్నాయని ప్రజలు అంటున్నారు. కళ్ళ ఎదుట దోపిడీ కనపడుతుంది. ఘనులు లీజుల గురించి మాట్లాడారు. చంద్రబాబు హయాంలో మెజర్, మైనర్ శాఖకు ఆదాయం రూ. 2,200 కోట్లు వచ్చింది. 2024 నాటికి ఆ ఆదాయం రూ. 4,000 కోట్లకు చేరింది. చంద్రబాబు హయాంలో ఏపీఎండీసీ ఆదాయం రూ. 400 కోట్లు. ఇప్పుడు రూ. 3000 కోట్లు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై దుష్ప్రచారం చేశారు. ల్యాండ్ తైటిలింగ్ యాక్టుని చివరకు రద్దు చేశారు. ఈ యాక్ట్ రద్దు చేయడంపై కేంద్రం రివర్స్ అయింది. ఇవన్నీ చేయకుండా చంద్రబాబు ఎందుకు అడ్డుకున్నారో ప్రజలు ఆలోచించాలి. ల్యాండ్ డిస్ప్యూట్ అలా కొనసాగించి చంద్రబాబు మనుషులతో తక్కువ ధరకు కోనిపించేందుకే ఇవన్నీ చేస్తున్నారు.' అని జగన్ ఆరోపించారు.

చంద్రబాబు హయాంలో వచ్చిన బ్రాండ్లే..

'లిక్కర్ అంశంపైనా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. బాగా తాగి పడి పోయిన వారు కూడా చంద్రబాబు లాగా అబద్ధాలు చెప్పరు. చంద్రబాబు హయాంలోనే మద్యం ఏరులై పారింది. చంద్రబాబు హయాంలో తీసుకువచ్చిన బ్రాండ్లే రాష్ట్రంలో వున్నాయి. రాష్ట్రంలో పవర్ సెక్టార్‌లో రిఫార్మ్స్ తీసుకువచ్చాము. పవర్ రిఫార్మ్స్‌లో ఎవరైనా గోల్డ్ మెడల్ ఇవాలి అంటే రాష్ట్రానికి ఇవ్వాలి. అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీని గుర్తించరు. ప్రతిపక్ష నేతను కూడా గుర్తించరు.' అని టీడీపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విమర్శలు గుప్పించారు జగన్.

షర్మిలపై పరోక్ష కామెంట్స్..

తాము ఢిల్లీలో చేసిన ధర్నాకు అన్ని పార్టీలకు ఆహ్వానం పంపామని వైఎస్ జగన్ తెలిపారు. ఈ నిరసనకు కాంగ్రెస్ పార్టీ ఎందుకు రాలేదో ఆ పార్టీని అడగాలన్నారు. పరోక్షంగా షర్మిలపై ఈ కామెంట్స్ చేశారని పొలిటికల్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ద్వారా కాంగ్రెస్‌తో చంద్రబాబు సంబంధాలు కొనసాగిస్తున్నారని జగన్ ఆరోపించారు.

రెడ్ బుక్ తెరవకముందే ఢిల్లీలో గగ్గోలు..

అమరావతి, జూలై 26: ఏపీ అసెంబ్లీ సమావేశాలు నేటితో ముగియనున్నాయి. ఈ క్రమంలో అసెంబ్లీ చివరి రోజు కావటంతో విద్య, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్‌కు వినతులు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం నాడు లోకేష్‌ను పలువురు నామినేటెడ్ పదవుల ఆశావహులు కలిశారు. ఈ సందర్భంగా తమ తమ బయోడేటాలు మంత్రికి ఆశావాహులు అందజేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి సేవల్ని గుర్తుపెట్టుకుని అందరికీ న్యాయం చేస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. తన దగ్గర రెడ్ బుక్ ఉందని తానే దాదాపు 90 బహిరంగ సభల్లో చెప్పానన్నారు. తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో చేర్చి చట్ట ప్రకారం శిక్షిస్తామని చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు.

పత్తాలాట మాకు రాదు.. ఆ రెండు పార్టీలకే వస్తాయన్న జగ్గారెడ్డి

ఇంకా రెడ్ బుక్ తెరవక ముందే జగన్ ఢిల్లీ దాకా వెళ్లి గగ్గోలు పెడుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. పీవీ నరసింహారావుకు భారతరత్నపై స్పందించమని జాతీయ మీడియా కోరితే విజయసాయి పేరు చెప్పి వెళ్ళిపోయారన్నారు. రెడ్‌బుక్‌కు మాత్రం జాతీయ మీడియా వెంటపడి బతిమాలి, పిలిపించి మరీ ప్రచారం కల్పించారంటూ ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ రెండు మీడియా సమావేశాలు పెడితే... 11 సీట్లు వచ్చాక నెల రోజుల వ్యవధిలో ఐదు మీడియా సమావేశాలు పెట్టారని చెప్పుకొచ్చారు. జగన్ చెప్పే అసత్యాలేవో అసెంబ్లీకి వచ్చి చెప్తే వాస్తవాలు తాము వివరిస్తాం కదా అని అన్నారు. జగన్ అసెంబ్లీకి వస్తే గౌరవంగా చూసుకుని వాస్తవాలు అర్థమయ్యేలా వివరిస్తామని తెలిపారు. వైసీపీ నేతల్లా కూటమి నేతలెవ్వరూ బూతలు తిట్టరని.. జగన్ కుటుంబ సభ్యుల్ని అగౌరవపరచరని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

నిరుద్యోగులకు రేవంత్ గుడ్ న్యూస్.. మరో 30 వేల పోస్టుల భర్తీ

ఢిల్లీ ధర్నాలో ఇలా...

కాగా.. "ఏపీలో హింసాకాండ" అంటూ ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ధర్నా నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి పాలన విధించాలంటూ పార్టీ నేతలతో కలిసి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఏపీ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. ఆంధ్ర ప్రదేశ్‌లో హింసాకాండ చెలరేగి పోతోందని.. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతీకార చర్యలను ప్రోత్సహిం చలేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు దాడులు, దౌర్జన్యాలతో భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఏపీలో లోకేశ్ రెడ్ బుక్ పాలన సాగుతోందంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ దుయ్యబట్టారు. ఢిల్లీలో చేపట్టిన ధర్నాలో జగన్ పదేపదే లోకేష్ రెడ్ బుక్ అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. అయితే వైసీపీ అధినేత వ్యాఖ్యలపై టీడీపీ నేతలు కూడా గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. జగన్‌కు రెడ్ బుక్ అంటే భయంపట్టుకుందని... ఢిల్లీ వెళ్ళి అక్కడ కూడా రెడ్ బుక్ అని మాట్లాడుతున్నారని హెూంమంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు.

'కాంగ్రెస్ కోసం పని చేశాం.. మేమెందుకు పదవులు అడగొద్దు'



హైదరాబాద్, జూలై 26: నామినేటెడ్ పదవుల్లో మహిళ రిజర్వేషన్‌పై ఢిల్లీలో ధర్నా చేయాలని నిర్ణయించినట్లు మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు తెలిపారు. శుక్రవారం నాడు గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంభ ఆదేశాలతో ఈ నెల 29న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ గురించి ధర్నా చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారన్నారు. నామినేటెడ్ పోస్టులలో మహిళ కాంగ్రెస్ నుంచి ఎవ్వరికీ అవకాశం ఇవ్వలేదని అన్నారు.

అసెంబ్లీ వేదికగా వలంటీర్ వ్యవస్థపై మంత్రి డోలా కీలక ప్రకటన

ఈసారి సీఎం రేవంత్ రెడ్డి తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ అపాయింట్మెంట్ అడిగామన్నారు. అపాయింట్మెంట్ ఇవ్వగానే మహిళల హక్కుల కోసం వాదన వినిపిస్తామన్నారు. బీజేపీ ప్రభుత్వం మహిళ హక్కులను కాలరా దని మండిపడ్డారు. పెరిగిపోతున్న ధరలు,చాలీచాలని జీతాలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇండియా కూటమి గెలిస్తే మహిళలకు పెద్ద పీట వేసే వారన్నారు. బీజేపీ ప్రభుత్వంలో ఆరాచకాలు పెరిగిపోతున్నాయన్నారు.

నిరుద్యోగులకు రేవంత్ గుడ్ న్యూస్.. మరో 30 వేల పోస్టుల భర్తీ

ఎనిమిదేండ్ల అమ్మాయి నుంచి 60 ఏండ్ల మహిళ వరకు రక్షణ లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఆర్థిక భరోసా లేదని విమర్శించారు. నామినేటెడ్ పదవుల్లో మహిళ కాంగ్రెస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పెద్దలను కలిసి పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామన్నారు. తమకు పదవులు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. "పార్టీ కోసం పని చేశాం.. మేమెందుకు పదవులు అడగొద్దు" అని కాంగ్రెస్ నేత